RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

LGTV



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,245 | పేజీలు -12 | బుధవారం - 30 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-




## నాతో పెట్టుకుంటే ఆధారాలు బయటపెడతా.. కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్

- కేటీఆర్ వ్యాఖ్యలపై టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆగ్రహం
- కేసీఆర్‌పై పార్టీ వైఫల్యాలు నెడుతున్నారంటూ విమర్శలు
- కేటీఆర్ తీరు పార్టీ వ్యతిరేకం కాదా అంటూ నిలదీత
- ఫామ్‌హౌస్‌లు, క్విడ్ ప్రో కోపై ఆరోపణలు
- రైతు, మహిళ పట్ల వ్యాఖ్యలపై కేటీఆర్‌పై విమర్శలు



## ఎన్నికల 'మ్యాచ్ ఫిక్సింగ్'.. ప్రధాని మోదీ రాజీనామా చేయాలి

ఢిల్లీ: ఎన్నికల ప్రక్రియలో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. మిగతా 2 లో

- ఎన్నికల ప్రక్రియలో 'మ్యాచ్ ఫిక్సింగ్' జరుగుతోందని కాంగ్రెస్ ఆరోపణ
- ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామాకు డిమాండ్
- 13.30 కోట్ల ఓట్లను తొలగించారని, వాటిని పునరుద్ధరించాలని తీర్మానం
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని పట్టు

# కేంద్రం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది

## అర్హులైన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చూడాలి

- దేశ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది
- ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారు
- ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం
- రాష్ట్రంలో ఉన్న సామర్థ్యాన్ని అక్కడి స్థానిక వనరులు, మానవ వనరులతోనే అభివృద్ధి చేసే విధంగా కేంద్రం ప్రోత్సహించాలి



ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని అన్నారు. దేశంలో జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్యలో తగ్గుదల ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. మిగతా 2 లో

## దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు మంత్రి పొన్నం ప్రభాకర్



- దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్న పొన్నం
- ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవించడం మన సంస్కృతి అని వ్యాఖ్య
- ఆలయాల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టీకరణ

హైదరాబాద్: రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకోవడం సరికాదని, అది ఎవరికీ మేలు చేయదని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మిగతా 2 లో



## విద్యుత్ బిల్లుల్లో ఈ-చలాన్లు.. వసూళ్లపై సుప్రీం కీలక సూచన

- ట్రాఫిక్ చలాన్ల వసూలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఈ-చలాన్లను కరెంట్ బిల్లుల్లో కలిపేయాలని సూచన
- దేశవ్యాప్తంగా రూ.45 వేల కోట్ల చలాన్లు పెండింగ్
- చలాన్లు కట్టనివారికి ఆర్సీ రెన్యువల్ నిలిపివేయాలని సలహా

## చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది

### 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం

- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్
- గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల వేగంతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడి
- రూ.11,085 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, పండ్ల తోటల నిర్మాణం



అమరావతి: రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. రామాపురంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మిగతా 2 లో

## చౌకగా లభించే సింగరేణి బొగ్గును కాదని విదేశీ బొగ్గు కొంటున్నారు

### ఇది మరో తుగ్లక్ నిర్ణయమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శ

- టన్నుకు రూ. 3,800 బదులు రూ.9,000 చెల్లిస్తున్నారని ఆగ్రహం
- బొగ్గు కొనుగోలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కేటీఆర్
- ఎవరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయమంటూ ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్న



హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం బొగ్గు కొనుగోలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మిగతా 2 లో



## ఏపీలోని 6 జిల్లాలకు వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

- ఆరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న విపత్తుల నిర్వహణ సంస్థ
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల వేళ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- పార్వతీపురం మన్యం, అనకాపల్లి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడా జల్లులు పడే అవకాశం ఉందని వెల్లడి

# రూ.11,085 కోట్ల భారీ బడ్జెట్‌తో పల్లె పండుగ 3.0' ప్రారంభం

## పాడి రైతుల కోసం మినీ గోకులాలు, మ్యాజిక్ డ్రైన్లు, ఉద్యానవనాల ఏర్పాటు

- గ్రామసీమల అభివృద్ధికి 'పల్లె పండుగ 3.0'.. రామాపురంలో లాంఛనంగా ప్రారంభించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా శ్రీకారం
- 15,500 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.10,250 కోట్లు కేటాయింపు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమన్న ప్రభుత్వం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా రామాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ బృహత్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11,085 కోట్ల భారీ అంచనాలతో ఈ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులను సమగ్రంగా మెరుగుపరచనున్నారు. ఈ కార్యక్రమంలో సింహభాగం నిధులను గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేటాయించారు. మిగతా 2 లో

## అమెరికాకు 100 ఏళ్లు పట్టింది, భారత్‌కు 20 ఏళ్లు చాలు




- విజయవాడలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్
- ఉద్యోగుల సామర్థ్య పెంపులో ఏపీకి జాతీయ స్థాయిలో తొలి ర్యాంక్
- విజేతలకు అవార్డులు అందజేసి ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యమన్న సీఎం
- రెండో స్థానంలో కర్ణాటక, మూడో స్థానంలో ఒడిశా

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## విద్యుత్ బిల్లులో ఈ-చలాన్లు..
# వసూళ్లపై సుప్రీం కీలక సూచన

ఢిల్లీ: ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారుల నుంచి ఈ-చలాన్ల వసూలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. పేరుకుపోయిన చలానాల మొత్తాన్ని వాహనదారుల విద్యుత్ బిల్లులకు జోడించి వసూలు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. దేశంలో ప్రస్తుతం అనుసరిస్తున్న సంప్రదాయ పద్ధతుల ద్వారా వసూళ్లు చేయడం కష్టమని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో దాదాపు రూ.45 వేల కోట్ల విలువైన ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే వసూలైనట్లు సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఈ భారీ బకాయిలపై జస్టిస్ పార్థివాలాతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ.. "ఒకే మార్గంలో పయనిస్తామంటే ఈ దేశంలో సాధ్యం కాదు. ఈ-చలాన్ల మొత్తాన్ని విద్యుత్ బిల్లులతో అనుసంధానించండి" అని వ్యాఖ్యానించింది. చలాన్లు చెల్లించని వాహనదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోర్టు సూచించింది. అటువంటి వారికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) పునరుద్ధరణను నిలిపివేయడం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీని నిరాకరించడం వంటి చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. బకాయిల వసూలు కోసం అధికారులు వినూత్నమైన, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకోవడం సరికాదని, అది ఎవరికీ మేలు చేయదని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి వ్యక్తికి తమ తమ దేవతలపై విశ్వాసం ఉంటుందని, ఇతరుల నమ్మకాలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న, భద్రాద్రి రాముడు, కొండగట్టు ఆంజనేయ స్వామి సహా అన్ని ఆలయాల పట్ల తనకు గౌరవం, విశ్వాసం ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగతంగా తనకు శివుడు ఆరాధ్య దైవమని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

## ఏపీలోని 6 జిల్లాలకు వర్ష సూచన..
# అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం.. ప్రధానంగా ఆరు జిల్లాల్లో వర్ష ప్రభావం ఉండనుంది. పార్వతీపురం మన్యం, అనకాపల్లి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో మంగళవారం అక్కడక్కడా జల్లులు పడే అవకాశం ఉంది. వీటితో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమలోని ఇతర జిల్లాల్లోనూ కొన్నిచోట్ల చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురవవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలకు అధికారులు పలు సూచనలు జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని, సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున స్థానిక పరిస్థితులను నిరంతరం గమనిస్తూ ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

## భారత రైల్వేలో సరికొత్త ప్రయోగం..
# పట్టాలెక్కిన తొలి ఎల్ఎన్‌జీ రైలు..




ఢిల్లీ: భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టం నమోదైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ)తో నడిచే రైలును ప్రవేశపెట్టారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉన్న సబర్మతి రైల్వే స్టేషన్‌లో ఈ నెల 27న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు. సబర్మతి నుంచి మెహసానా మధ్య ఈ రైలు తన తొలి ప్రయాణాన్ని పూర్తిచేసుకుంది. ఈ రైలు ఎనిమిది కోచ్‌లు కలిగిన డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (డీఈఎంయూ) ర్యాక్. దీని ప్రత్యేకత డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌తో పనిచేయడం. ఈ రైలుకు ఉన్న రెండు 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల డ్రైవింగ్ పవర్ కార్లను (ఇంజిన్లు) డీజిల్‌తో పాటు ఎల్ఎన్‌జీతో కూడా నడిచేలా మార్పులు చేశారు. ఇంధన లభ్యత, అవసరాన్ని బట్టి డీజిల్ లేదా ఎల్ఎన్‌జీల మధ్య ఇంజిన్‌ను మార్చుకునే సౌలభ్యం దీనిలో ఉంది. ప్రతి పవర్ కారులో 2,200 లీటర్ల సామర్థ్యమున్న ప్రత్యేక ఇన్సులేటెడ్ ఎల్ఎన్‌జీ ట్యాంక్‌ను అమర్చారు. ఇది అత్యంత శీతల ఉష్ణోగ్రతల్లో ఇంధనాన్ని సురక్షితంగా నిల్వ చేస్తుంది. ఈ డ్యూయల్ ఫ్యూయల్ విధానం ద్వారా డీజిల్ వాడకాన్ని దాదాపు 40 శాతం వరకు తగ్గించవచ్చని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. ట్రయల్ రన్స్‌లో వెల్లడైన వివరాల ప్రకారం, ఒక్కో డ్రైవింగ్ పవర్ కారుకు ఏటా సుమారు రూ.11.9 లక్షల వరకు ఇంధన ఖర్చు ఆదా అయ్యే అవకాశం ఉంది. ఈ రైలును అధికారికంగా ప్రారంభించడానికి ముందు 2,000 కిలోమీటర్లకు పైగా క్షేత్రస్థాయిలో విజయవంతంగా పరీక్షించారు. అయితే, ఎల్ఎన్‌జీ కూడా శిలాజ ఇంధనమే కావడంతో ఇది పూర్తిస్థాయిలో కాలుష్యరహిత రైలు కాదు. కానీ, విద్యుదీకరణ పూర్తికాని మార్గాల్లో డీజిల్ వాడకాన్ని, నిర్వహణ ఖర్చులను తగ్గించడం, కర్బన ఉద్గారాలు, నైట్రోజన్ ఆక్సైడ్‌ల విడుదలను నియంత్రించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇటీవల ప్రవేశపెట్టిన హైడ్రోజన్ రైలుకు, ఈ ఎల్ఎన్‌జీ రైలుకు సాంకేతికంగా కీలకమైన వ్యత్యాసం ఉంది. హైడ్రోజన్ రైలులో ఫ్యూయల్ సెల్స్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసి నడిపిస్తే, ఈ ఎల్ఎన్‌జీ రైలులో మాత్రం సంప్రదాయ ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్‌నే డ్యూయల్ ఫ్యూయల్ కోసం మార్పులు చేసి వినియోగిస్తున్నారు.

**FORM NO. INC-26**

[Pursuant to Rule 30 of the Companies Rules, 2014]

ADVERTISEMENT FOR CHANGE OF REGISTERED OFFICE FROM ONE STATE TO ANOTHER BEFORE THE CENTRAL GOVERNMENT SOUTH EAST REGION

In the matter of Section 13(4) of the Companies Act, 2013 and Rule 30(5)(a) of the Companies (Incorporation) Rules, 2014

AND

In the matter of VISTARAN BIOLIFE PRIVATE LIMITED
CIN: U46499TS2026PTC215025
Registered Office: 8-3-945/8/206-B, Pancom Business Centre Ameerpet, Srinagar Colony, Hyderabad, Telangana – 500073.
...Applicant

Notice is hereby given to the General Public that the company proposes to make an application to the Central Government under Section 13 of the Companies Act, 2013 seeking confirmation of alteration of its Memorandum of Association pursuant to the Special Resolution passed at the Extra-Ordinary General Meeting held on 26-09-2026, for shifting its Registered Office from the State of Telangana to the State of Andhra Pradesh.

The proposed Registered Office will be at D. No. 52-1-1/2A, Gorla Complex, 1st & 2nd Floor, Veterinary Colony, Service Road, Vijayawada – 520004, Andhra Pradesh.

Any person whose interest is likely to be affected by the proposed change may send his/her objections, supported by an affidavit stating the nature of interest and grounds of opposition, to the concerned Regional Director, Ministry of Corporate Affairs, within the prescribed period from the date of publication of this notice, with a copy to the Applicant Company at its Registered Office stated above.

For VISTARAN BIOLIFE PRIVATE LIMITED
Sd/-
UMMADI SATYANARAYANA
Managing Director
DIN: 07196732
Date: 28-09-2026
Place: Hyderabad

## రూ.11,085 కోట్ల భారీ బడ్జెట్‌తో
# 'పల్లె పండుగ 3.0' ప్రారంభం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా రామాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ బృహత్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.11,085 కోట్ల భారీ అంచనాలతో ఈ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులను సమగ్రంగా మెరుగుపరచనున్నారు. ఈ కార్యక్రమంలో సింహభాగం నిధులను గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేటాయించారు. మొత్తం రూ.10,250 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,500 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించనున్నారు. ఇందులో రూ.7,550 కోట్ల వ్యయంతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, రూ.2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు ఉన్నాయి. రహదారులతో పాటు, గ్రామీణ ప్రజల జీవనోపాధిని, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే పలు ఇతర పనులకు కూడా ప్రభుత్వం నిధులు కేటాయించింది. పాడి రైతులను ప్రోత్సహించేందుకు రూ.300 కోట్లతో 22,000 మినీ గోకులాలు (పశువుల షెడ్లు), పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు రూ.110 కోట్లతో 1,000 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రైన్లు, పచ్చదనం పెంపు కోసం రూ.225 కోట్లతో 50,000 ఎకరాల్లో ఉద్యానవనాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇవే కాకుండా, గ్రామ పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్లు, రచ్చబండల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ వంటి ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.200 కోట్లు కేటాయించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతమివ్వడంతో పాటు, ప్రజల భాగస్వామ్యంతో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఎన్నికల 'మ్యాచ్ ఫిక్సింగ్'..
# ప్రధాని మోదీ రాజీనామా చేయాలి




ఢిల్లీ: ఎన్నికల ప్రక్రియలో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది. మంగళవారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాన్ని ఆమోదించారు. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియను ప్రధాని, ఎన్నికల సంఘం మధ్య జరుగుతున్న 'మ్యాచ్ ఫిక్సింగ్'గా కాంగ్రెస్ అభివర్ణించింది. ప్రధాని, హోంమంత్రి తరఫున ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించింది. సీఈసీని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిలిపివేయాలని తీర్మానంలో పేర్కొంది. జాబితా నుంచి అన్యాయంగా తొలగించిన 13.30 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో దాదాపు 25 నిమిషాల పాటు ప్రసంగించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కేవలం ప్రతిపక్షం మాత్రమే కాదని, అది ఒక 'ప్రతిఘటన' పార్టీ అని స్పష్టం చేశారు. ఓటు హక్కు పునరుద్ధరణ కోసం తాము చేసే పోరాటం స్వాతంత్ర్య సంగ్రామంతో సమానమని తీర్మానంలో ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని తిరిగి పొందే వరకు పార్లమెంటు, న్యాయస్థానాలు, వీధుల్లో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## చౌకగా లభించే సింగరేణి బొగ్గును
# కాదని విదేశీ బొగ్గు కొంటున్నారు

హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం బొగ్గు కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వపు మరో 'తుగ్లక్ నిర్ణయం'గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' ద్వారా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు. చౌకగా లభించే సింగరేణి బొగ్గును పక్కనపెట్టి, భారీ ధర వెచ్చించి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి బొగ్గు టన్నుకు సుమారు రూ.3,800కే అందుబాటులో ఉండగా, విదేశాల నుంచి దాదాపు రూ.9,000 వెచ్చించి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయని, ఈ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలపై ఎందుకు మోపుతున్నారని ఆయన ప్రశ్నించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు తెలంగాణలో ఉన్నాయనే విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో సింగరేణి సంస్థ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సైతం బొగ్గును సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించిందని వివరించారు. రాష్ట్రంలోనే పుష్కలమైన వనరులు ఉండగా, వాటిని కాదని అధిక ధర చెల్లించి దిగుమతి చేసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

## నాతో పెట్టుకుంటే ఆధారాలు బయటపెడతా..
# కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వైఫల్యాలను, చేతగానితనాన్ని కేసీఆర్‌పై నెట్టడం ఏంటని ప్రశ్నించారు. గుంటనక్క మైండ్‌గేమ్‌లో పడి పార్టీ అధినేతనే తప్పుబడుతున్నారని మండిపడ్డారు. తనతో పెట్టుకోవద్దని, నిర్దిష్టమైన ఆధారాలతో అన్ని విషయాలు బయటపెడతానని హెచ్చరించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే సీఎం అని కేసీఆర్ చెప్పడం వల్లే సమస్యలు తమ వరకు రాలేదని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్లు పార్టీ వైఫల్యాలను కేసీఆర్‌పై మోపుతున్నారని విమర్శించారు. ఇలా చేస్తూ బీఆర్ఎస్‌కు గోతులు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఓ అవినీతి వ్యక్తిని విమర్శిస్తే కొన్ని గంటల్లోనే సస్పెండ్ చేశారని కవిత పేర్కొన్నారు. అలాంటిది ఇప్పుడు అదే వ్యక్తితో కలిసి ఉంటూ, కేసీఆర్ తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని బహిరంగంగా వ్యాఖ్యానించడం పార్టీ వ్యతిరేక చర్య కాదా అని ప్రశ్నించారు. పార్టీ అధినేతను, ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను బహిరంగంగా తప్పుబట్టడం ఏంటని నిలదీశారు. ఫామ్‌హౌస్‌లు, అక్రమంగా ఇచ్చిన అనుమతులు, ఆంధ్రా స్నేహితులకు ఇచ్చిన ప్రయోజనాలు, క్విడ్ ప్రో కో వ్యవహారాలతో బీఆర్ఎస్‌ను పాతాళంలోకి నెట్టింది మీరే అంటూ కేటీఆర్‌పై కవిత ఆరోపణలు చేశారు. ఇటీవల బీఆర్ఎస్ సమావేశంలో ఓ రైతు ఫోన్‌లో మాట్లాడుతుంటే ఆయన భార్యను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. సాయం కోరుతూ వచ్చిన మహిళతోనూ అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు. గణేశ్ నిమజ్జనోత్సవంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఎంతమందిని బతిమాలుకున్నారో గణేశుడికి, వారి అంతరాత్మకు తెలుసని కవిత వ్యాఖ్యానించారు. తాను విషనాగుల మాటలు విని మాట్లాడనని, నిర్దిష్టమైన ఆధారాలతోనే మాట్లాడతానని స్పష్టం చేశారు. తనతో పెట్టుకోవద్దని హెచ్చరిక జారీ చేశారు.

# కేంద్రం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది

హైదరాబాద్: ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని అన్నారు. దేశంలో జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్యలో తగ్గుదల ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, అర్హతల నిర్ధారణ వంటి ప్రక్రియలు స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా చర్యలు ఉండాలని పేర్కొన్నారు. అసోం దినపత్రిక 'ప్రతిదిన్' మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన 'ది కాంక్లేవ్ 2026' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. 'India's Next Chapter' అంశంపై జరిగిన చర్చలో దేశ భవిష్యత్ దిశ, విద్య, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సర్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి గారు విస్తృతంగా మాట్లాడారు. దేశ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒక రాష్ట్రంలో ఉన్న సామర్థ్యాన్ని అక్కడి స్థానిక వనరులు, మానవ వనరులతోనే అభివృద్ధి చేసే విధంగా కేంద్రం ప్రోత్సహించాలని పేర్కొన్నారు. తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులు వంటి కేంద్రం వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టుల విషయాన్ని ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని ప్రస్తావిస్తూ, జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. 1976లో నియోజకవర్గాల సంఖ్యను స్థిరీకరించిన నిర్ణయం, ఆ తర్వాత జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే పరిస్థితి రాకూడదని అన్నారు. దేశ రాజకీయాల్లో సంఖ్యాబలం కీలకమని, లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే జాతీయ విధానాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాల వాదన బలహీనపడుతుందని విశ్లేషించారు. తెలంగాణను.. విద్య, నైపుణ్యాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల ఆధారంగా అభివృద్ధి చేసి, దేశ ప్రగతిలో రాష్ట్రాన్ని కీలక భాగస్వామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి గారు తెలిపారు. యువతకు విద్యతో పాటు అవసరమైన నైపుణ్యాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, నర్సరీ విద్య వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేలా విద్యా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు భాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని, 12వ తరగతి తర్వాత విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.

# అమెరికాకు 100 ఏళ్లు పట్టింది, భారత్‌కు 20 ఏళ్లు చాలు: సీఎం చంద్రబాబు

అమరావతి: అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అమెరికాకు వందేళ్లు పడితే, ఆసియా దేశాలకు ఆరు నుంచి ఏడు దశాబ్దాలు పడితే, చైనాకు 45 ఏళ్లు పట్టిందని, కానీ నేటి భారత్‌కు ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి 20 ఏళ్లు చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సరైన నాయకత్వం, సాంకేతికత, అపారమైన యువశక్తితో ఈ అద్భుతాన్ని సాధించగల సత్తా భారత్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో మంగళవారం జరిగిన 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడంలో (కెపాసిటీ బిల్డింగ్) దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఇదే విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన కర్ణాటక, తృతీయ స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రాల ప్రతినిధులకు కూడా ఆయన అవార్డులు అందజేశారు.

భవిష్యత్తు మనదే.. మార్పు అనివార్యం

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "భారత్ ఇప్పుడు ఒక నిర్ణయాత్మకమైన దశలో ఉంది. మనకు జ్ఞానం, సాంకేతికత, అపారమైన అవకాశాలు ఉన్నాయి. మన యువతలో అసాధారణమైన ఆకాంక్షలు ఉన్నాయి. ఈ ఆకాంక్షలను నెరవేర్చేందుకు మన పరిపాలనా వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయా? అన్నదే అసలైన ప్రశ్న. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం" అని విశ్లేషించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో మార్పులు చూశానని, ఒకప్పుడు కరెంట్, రోడ్లు, కనీసం ట్యాప్ వాటర్ కూడా లేని గ్రామం నుంచి తాను వచ్చానని గుర్తుచేసుకున్నారు. పదుల గ్రామాలకు కలిపి ఒకే ఒక్క టెలిఫోన్ ఉండేదని, అది కూడా పనిచేసేది కాదని నాటి పరిస్థితులను వివరించారు.

### సాంకేతికతతో సుపరిపాలన

అలాంటి రోజుల నుంచి నేడు డిజిటల్ ఇండియా వరకు దేశం ఎంతో మారిందన్నారు. "గతంలో ఒక ఫైల్ ముందుకు కదలాలంటే ఎల్డీసీ నుంచి అదనపు కార్యదర్శి వరకు 15 నుంచి 20 స్థాయిలు దాటాల్సి వచ్చేది. కొన్నిసార్లు ఫైళ్లు కనపడక రోజుల తరబడి వెతకాల్సి వచ్చేది. కానీ ఈ-ఆఫీస్ విధానంతో ఇప్పుడు నిమిషాల్లో ఫైళ్లను క్లియర్ చేయగలుగుతున్నాం. నేను కూడా రోజుకు 15-20 నిమిషాల్లో ఫైళ్లను పూర్తి చేస్తున్నా" అని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో అంగన్‌వాడీ టీచర్ కూడా తనకంటే మెరుగ్గా ఉన్నారని ప్రశంసించారు. రియల్ టైం గవర్నెన్స్, డేటా లేక్, కృత్రిమ మేధ (ూ×), డ్రోన్లు, సెన్సార్ల వాడకంతో పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడమే లక్ష్యమని వివరించారు.

పిల్లి నల్లదా తెల్లదా అనేది ముఖ్యం కాదు.. ఎలుకను పట్టడమే ముఖ్యం!

ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మిషన్ కర్మయోగి' ఒక అద్భుతమైన సంస్కరణ అని చంద్రబాబు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతోందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ 4,200 కోర్సులు పూర్తి చేసి, జాతీయ స్థాయిలో 14,500 క్రెడిట్లు సాధించడం దీని విజయానికి నిదర్శనమన్నారు. చైనా ఆర్థిక సంస్కరణలను ప్రస్తావిస్తూ, "పిల్లి నల్లదా, తెల్లదా అన్నది ముఖ్యం కాదు, అది ఎలుకలను పడుతుందా లేదా అన్నదే ముఖ్యం" అనే డెంగ్ షియావోపింగ్ సూక్తిని గుర్తుచేశారు. ఫలితాలు రాబట్టడమే మన అంతిమ లక్ష్యం కావాలన్నారు.

### స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌ను 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047'గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి రేటును 15 శాతానికి పైగా సాధించే సత్తా ఏపీకి ఉందన్నారు. "ఆంధ్రప్రదేశ్‌ను మిగతా రాష్ట్రాలకు ఒక పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా (=డణ జవత్వతీ), ఒక ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా నిలబెడతాం. ఇక్కడ విజయవంతమైన నమూనాలను ఇతర రాష్ట్రాలు అనుసరించేలా చేస్తాం" అని ప్రకటించారు. సంక్షేమం, అభివృద్ధిని జోడించి సంపద సృష్టించి, ఆ ఫలాలను నిరుపేదలకు అందించడం ద్వారా అసమానతలను తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోని నదుల అనుసంధానం పూర్తయితే భారత్‌ను ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. అంతిమంగా మనమంతా భారతీయులమని, పార్టీలు, ప్రాంతాలు వేరైనా దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నదే అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది

అమరావతి: రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. రామాపురంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. రాబోయే సంవత్సరాల్లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ద్వారా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రూ.1.30 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని ప్రకటించారు.

గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ పాలనతో ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరును పవన్ కల్యాణ్ పోల్చిచూపారు. "వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే, మేము కేవలం రెండేళ్లలోనే దానికి పది రెట్లు ఎక్కువగా దాదాపు 9,000 కిలోమీటర్లకు పైగా పూర్తి చేశాం. వారు 304 మినీ గోకులాలు నిర్మిస్తే, మేము 30,000కు పైగా నిర్మించాం. 304 ఎక్కడ, 30,000 ఎక్కడో ప్రజలు ఆలోచించాలి" అని అన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికత, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.

### రూ.11,085 కోట్లతో 'పల్లె పండుగ 3.0'

'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని రూ.11,085 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభిస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇందులో కేంద్రం వాటా రూ.5,400 కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.5,700 కోట్లు భరిస్తోందని వివరించారు. ఈ నిధులతో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 22,500 మినీ గోకులాలు, 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు, వెయ్యి కిలోమీటర్ల డ్రైన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్లు, రచ్చబండలు వంటి అనేక పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత, వలసల సమస్య కారణంగానే ఉదయగిరిని ఈ కార్యక్రమానికి వేదికగా ఎంచుకున్నామని స్పష్టం చేశారు.

ఉదయగిరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

ఉదయగిరి నియోజకవర్గానికి మహర్దశ పట్టబోతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి గతంలో నిలిచిపోయిన సుజలా స్రవంతి పథకాన్ని రూ.52 కోట్లతో పునరుద్ధరించి 381 పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. ఉదయగిరి కోటకు వెళ్లేందుకు రూ.2.5 కోట్లతో రహదారి మంజూరు చేస్తున్నామని, అటవీ అనుమతులు త్వరగా పొందేలా అధికారులను ఆదేశిస్తున్నామని తెలిపారు. ఉదయగిరి కోటను హెరిటేజ్, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డీపీఆర్ సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సమీకరిస్తామని వెల్లడించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. "మీ గ్రామంలో జరుగుతున్న పనులను ప్రజలు తమవిగా భావించి పర్యవేక్షించాలి. కాంట్రాక్టర్లు నాణ్యతగా పనిచేస్తున్నారా లేదా అని గమనించాలి. లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అవసరమైతే సోషల్ ఆడిట్ నిర్వహిస్తాం. వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలి" అని కోరారు. రైతుల కోసం డొంక రోడ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నామని, గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ కార్యక్రమానికి అపూర్వ స్వాగతం పలికిన ప్రజలకు, విజయవంతం చేసిన అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# తెలంగాణలో పెట్టుబడి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో తెలంగాణలో పెట్టుబడి అవకాశాలు, తెలుగు ప్రవాసులతో అనుసంధానం అంశాలపై సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత కాన్సులేట్ ప్రతినిధులు గుత్తా సుఖేందర్ రెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్ , బండ ప్రకాష్ ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతించారు.సమావేశంలో తెలంగాణలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఇన్నోవేషన్, టెక్నాలజీ రంగాల్లో ఉన్న అవకాశాలపై చర్చించారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ నగరం ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు .విదే శాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు తమ మాతృభూమితో అనుబంధాన్ని కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు.జర్మనీతో పాటు యూరప్‌లోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. ప్రవాస తెలంగాణ వాసులు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను తీసుకురావడంలో వారధిగా నిలవాలని సూచించారు."ప్రపంచంలోని వివిధ దేశాల్లో తెలుగు వారు తమ ప్రతిభతో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గర్వకారణమని, వారు జన్మభూమి అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , అసెంబ్లీ సెక్రెటరీ ఆర్ . తిరుపతి , లేజిస్లేచర్ ప్రతినిధి బృందం సభ్యులు, భారత కాన్సులేట్ అధికారులు, తెలుగు ప్రవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కూన వివేకానంద్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ ప్రతినిధులు

**ఐ.ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కిరణ్మయి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ (ప్రతినిధి) :** ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ చైర్మన్ కిరణ్మయి పుట్టినరోజు వేడుకల సందర్భంగా సంస్థ ప్రతినిధులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కూన వివేకానంద్ గౌడ్‌నుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కిరణ్మయితో పాటు ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్, సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు పొందారు.పుట్టినరోజు సందర్భంగా కిరణ్మయికి ఎమ్మెల్యే కూన వివేకానంద్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని, అనేక కొత్త ప్రాజెక్టులు, వెంచర్లను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులతో కూడిన నివాస స్థలాలు, ఫ్లాట్లు అందుబాటులో ఉండే ధరల్లో అందించే దిశగా సంస్థ ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. మధ్యతరగతి, సామాన్య ప్రజల సొంతింటి కలను నెరవేర్చే విధంగా రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థ మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ ఇప్పటికే చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు వారు వెల్లడించారు.కిరణ్మయి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కూన వివేకానంద్ గౌడ్ ఆశీస్సులు అందుకోవడం సంతోషంగా ఉందని ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎల్‌ఎన్ గ్రూప్ చైర్మన్ కిరణ్మయి, మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్, సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే కూన వివేకానంద్ గౌడ్‌తో ఆత్మీయంగా ముచ్చటించారు. సంస్థ అభివృద్ధి, రియల్ ఎస్టేట్ రంగంలో భవిష్యత్ అవకాశాలు, ప్రజలకు అందుబాటులో ఉండే గృహ, స్థిరాస్తి ప్రాజెక్టులపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు.పుట్టినరోజు వేడుకల సందర్భంగా జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ సంస్థ ప్రతినిధులు, ఎమ్మెల్యే మధ్య ఉన్న సత్సంబంధాలను ప్రతిబింబించింది.

## బిజెపి ఏజెంట్ ఈ సి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 29 కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ ఏజెంట్ లా వ్యవహరిస్తు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు కురవి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ తో సిపిఐ శ్రేణులు నిరసన ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం లో మెజారిటీ సభ్యుల నిర్ణయాన్ని బేకాతర చేస్తూ ఏకపక్ష నిర్ణయాలతో సి ఈ సి జ్ఞానేష్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్ట పాలు చేస్తూ, సర్ ప్రక్రియను ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడానికి ఉపయోగిస్తూ, లక్షలాది ఓట్లు గల్లంతు అయ్యే విధంగా రకరకాల కొర్రీలతో ప్రతిపక్ష పార్టీలు ఆయా రాష్ట్రాలలో అధికారం కోల్పోవడానికి కారణమై బిజెపికి తొత్తులా వ్యవహరిస్తు, కోట్లాదిమంది ప్రజలను అభద్రతా భావానికి, తీవ్ర ఆందోళనకు గురిచేసే సర్ ప్రక్రియను వెంటనే ఆపేసి, జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుడమ వెంకన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్, దూదికట్ల సారయ్య,టి రమేష్ బాబు, కలగూర నాగరాజు, నిలుగొండ నాగేశ్వరావు, బొడ్డు ఉదయ్, సంగేశీ జన్ను, బొల్లం అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వ్యాగన్ కార్మికుల ఐక్య పోరాటానికి పిలుపు

**కార్మిక చట్టాలు అమలు చేయాలి.. వేతనాలు పెంచాలి :**

**టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య**




**కారేపల్లి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** మాదారం పరిధిలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన రైల్వే వ్యాగన్ కాంట్రాక్ట్ కార్మికులు 12 మంది టీయూసీఐలో చేరారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయడంతో పాటు వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రకటించిన సెలవులను మంజూరు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా తొలగింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేసే వరకు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ కారేపల్లి--కామేపల్లి ఏరియా కార్యదర్శి ధారావత్ సక్రు, నాయకులు వీరు, రమేష్, కృష్ణ, వెంకన్న, బావాసింగ్, సురేష్, నాగేశ్వరరావు, కిరణ్, రాజేష్, భద్రయ్య, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరు నిలువ ఉండడం వల్లే ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

మురుగునీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చేయాలి.

అవసరమైతే ట్రెంచ్ కొట్టి మరి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా తక్షణమే కార్యాచరణ మొదలుపెట్టాలి.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించిన వాళ్లమవుతాం.

మునుగోడు పట్టణంలో మార్నింగ్ వాక్ లో గల్లీలు తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్వయంగా తెలుసుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నెలకొన్న సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడానికి ఉదయమే మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా గల్లి గల్లి తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు . మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు పట్టణంలోని ఒకటో వార్డు రెండో వార్డు మూడో వార్డులో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉందా లేదా త్రాగునీరు ప్రతిరోజు వస్తుందా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే తమ వీరికి రావడంతో చాలామంది మహిళలు తమకున్న సమస్యలను విన్నవించారు.. ఆయన పరిశీలించిన దాంట్లో మురుగునీరు కిందికి సాఫీగా వెళ్లడానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చూడాలని అధికారులను , గ్రామ సర్పంచిని ఆదేశించారు.మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలకు ఆవాసంగా మారి డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగిస్తారని అన్నారు.డ్రైనేజ్ కనెక్టివిటీ తో పాటు చెత్త సేకరణ చెత్త డంపింగ్ యార్డ్, చిట్యాల రోడ్ లో ఉన్న మహాప్రస్థానంలో కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. భౌగోళిక స్థాయిలను అంచనా వేసి మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దానికోసం ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసుకొని ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బుల్లెట్ నడుపుకుంటూ పట్టణమంతా పర్యటించారు .ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎంపీవో పంచాయతీ సెక్రెటరీ తో పాటు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.రెడ్ సిగ్నల్.. అయినా ఆగని వాహనాలు!

# రెడ్ సిగ్నల్.. అయినా ఆగని వాహనాలు!

పోలీసులు ఉంటేనే రూల్స్.. లేకుంటే ట్రాఫిక్ ఉల్లంఘనలేనా?లి

పోలీసులు సిగ్నల్స్ దగ్గర ఉన్న వాహనదారులు సిగ్నల్ జంప్ చేసిన పట్టించుకోని పోలీసులు

వాహనదారుల అవగాహన లోపం కాదు నిర్లక్ష్యము ఎవరు మమ్మల్ని ఏం చేస్తారనే

అవగాహనతో పాటు నిరంతర పర్యవేక్షణ అవసరం

**అదిలాబాద్ నిర్మల్, సెప్టెంబర్ 29(లోకల్ గైడ్) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాహనదారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్దే నిబంధనలు గాలికొదిలేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రెడ్ సిగ్నల్ పడినా కొందరు వాహనదారులు ఆగకుండా ముందుకు దూసుకెళు ండటం ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితిని సృష్టిస్తోంది. సిగ్నల్ జంపింగ్ సాధారణ విషయంగా మారితే రహదారి భద్రత ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, రెడ్ సిగ్నల్ వద్ద ఆగడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి అంశాలపై సూచనలు చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు వాహనదారుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సిగ్నల్ వద్ద పోలీసు సిబ్బంది ఉన్న సమయంలో వాహనదారులు నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, వారు అక్కడి నుంచి వెళ్లిన తర్వాత పరిస్థితి మారుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా సిగ్నల్స్ దగ్గర పోలీస్ వారు ఉన్న వారిని ఎవరు పట్టించుకోకుండానేరెడ్ సిగ్నల్ పడినప్పటికీ కొందరు వాహనదారులు ముందుకు వెళ్లడం, ఖాళీ ఉందని భావించి సిగ్నల్ను దాటేయడం చేస్తున్నారు. పోలీసు వారు కూడా అలా వెళుతున్న వాహనదారులను కూడా అడ్డుకోకపోవడం చోద్యం చూస్తున్నారు ఒక వాహనం చేసిన చిన్నపాటి ఉల్లంఘనను మరో వాహనదారుడు అనుసరించడంతో సమస్య మరింత పెరుగుతోంది. అవగాహన ఒక్కటే సరిపోదు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ఎంత ముఖ్యమో, వాటిని క్రమం తప్పకుండా అమలు చేయించడం కూడా అంతే అవసరం, ఒకసారి అవగాహన కల్పించి వదిలేయడం కాకుండా, సిగ్నల్స్ వద్ద నిరంతర పర్యవేక్షణ, అవసరమైన చోట్ల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పోలీసులు కనిపించినప్పుడే నిబంధనలు పాటించే పరిస్థితి ఉంటే అది ప్రజల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ ఇంకా పూర్తిగా పెరగలేదనే సంకేతంగా భావించాల్సి ఉంటుంది. సిగ్నల్ అనేది కేవలం పోలీసులు. ఆదేశించినప్పుడు పాటించాల్సిన సూచన కాదు. రహదారిపై ప్రతి ఒక్కరి ప్రాణ భద్రతకు సంబంధించిన వ్యవస్థ. ఒక వాహనం సిగ్నల్ దాటడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారుడు ఊహించని పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావచ్చు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఢీకొనడానికి, గాయాలకు, ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉంది. "తొందర" కంటే ప్రాణం ముఖ్యం కొన్ని నిమిషాలు ఆలస్యం అవుతుందనే కారణంతో సిగ్నల్ను దాటడం ఎంతవరకు సమంజసం? ఇంటికి త్వరగా చేరుకోవాలనే తొందరలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదం జరిగితే ఆ తర్వాత కోల్పోయిన సమయాన్ని తిరిగి పొందడం సాధ్యమా? వాహనదారులు ఒక్కసారి ఆలోచించాల్సిన ప్రశ్న ఇది. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం పోలీసుల భయంతో కాదు.. మన ప్రాణాలపై మనకున్న బాధ్యతతో జరగాలి. రెడ్ సిగ్నల్ వద్ద ఆగడం వల్ల కొన్ని క్షణాలు ఆలస్యం కావచ్చు. కానీ ఆగకుండా వెళ్లడం వల్ల ఎదురయ్యే ప్రమాదం జీవితాంతం కుటుంబాన్ని వెంటాడే విషాదంగా మారే అవకాశం ఉంది.పోలీసులు కూడా నిరంతర నిఘా పెట్టాలి నిర్మల్ పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిర్వహణ మరింత పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని వాహనదారులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సిగ్నల్స్ పనిచేసే తీరును ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, రద్దీ సమయాల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచడం, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా క్రమశిక్షణ పెంచే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ప్రతి ఉల్లంఘనకు జరిమానా విధించడం మాత్రమే పరిష్కారం కాదని, ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతిని పెంచాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సిగ్నల్ పాటించడం.. ప్రతి ఒక్కరి బాధ్యత ట్రాఫిక్ నిబంధనలు పోలీసుల కోసం కాదు.. ప్రజల కోసమే, సిగ్నల్ వద్ద ఎవరూ చూడటం లేదని భావించి రెడ్ సిగ్నల్ను దాటడం అంటే మన భద్రతను మనమే ప్రమాదంలోకి నెట్టుకోవడం. పోలీసు కనిపిస్తే ఒకలా, కనిపించకపోతే మరోలా నిబంధనలు పాటించడం వల్ల రహదారి భద్రత సాధ్యం కాదు. పోలీసులు లేకపోయినా రెడ్ సిగ్నల్ వద్ద ఆగాలి. జరిమానా భయంతో కాదు.. కుటుంబం కోసం, మన కోసం, ఎదుటి వ్యక్తి ప్రాణం కోసం. నిర్మల్ నగర రహదారులు సురక్షితంగా ఉండాలంటే పోలీసుల పర్యవేక్షణతో పాటు వాహనదారుల్లో స్వీయ క్రమశిక్షణ కూడా పెరగాలి. "నాకు ఏమవుతుంది?" అనే నిర్లక్ష్యపు ఆలోచనకు బదులు "నా వల్ల మరొకరికి ప్రమాదం జరగకూడదు" అనే బాధ్యత ప్రతి వాహనదారుడిలో ఏర్పడినప్పుడే నిజమైన ట్రాఫిక్ క్రమశిక్షణ సాధ్యమవుతుంది.

## పట్టభద్రులారా.. ఓటరుగా నమోదు చేసుకోండి

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు పిలుపు



**సింగరేణి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు పిలుపునిచ్చారు. పట్టభద్ర ఓటర్ల నూతన నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో అర్హులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 28 నుంచి నవంబర్ 8, 2026 వరకు పట్టభద్ర ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు మీ సేవా కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్లలో ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, సెల్‌ఫోన్ నంబర్ తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు గడువు ముగిసేలోపు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని రాంబాబు కోరారు.

## వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వాక్ ఫర్ ఎ హెల్తియర్ హార్ట్ నిర్వహించిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

**గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించిన వైద్య నిపుణులు-**

**వాకథాన్,జుంబా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం**






వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్29(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్,వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ ఆధ్వర్యంలో "వాక్ ఫర్ ఎ హెల్తియర్ హార్ట్" పేరుతో ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గుండె ఆరోగ్య పరిరక్షణ, హృదయ సంబంధ వ్యాధుల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ (సి పి ఆర్) ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ నుంచి భద్రకాళి బండ్ (ట్యాంక్ బండ్) వరకు వరల్డ్ హార్ట్ డే వాకథాన్ నిర్వహించారు.ప్రజలు నిత్య జీవితంలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా గుండె ఆరోగ్యంపై నిపుణుల అవగాహన సదస్సుతో పాటు జుంబా డాన్స్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. దీంతో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ గుండె జబ్బుల నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పొందారు. ఈ అవగాహన కార్యక్రమానికి మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ సీనియర్ కార్డియాలజీ నిపుణులు డా. సంతోష్ మోహన్‌లాల్ మోదాని, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్; డా. శ్రవణ్ కుమార్ రాంపెల్లి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్; డా. షఫీ పాలగిరి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, గుండె సంబంధిత హెచ్చరిక సంకేతాలను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ప్రాథమిక సీపీఆర్ విధానాలను నేర్చుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.డా. షఫీ పాలగిరి మాట్లాడుతూ, "గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి.ఆరోగ్యకరమైన జీవనశైలితోనే గుండె జబ్బులను చాలా వరకు నివారించవచ్చు" అని తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనంపై డీడబ్ల్యూఓ ఆరా

నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక పరిశీలన



**కారేపల్లి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్ ):** కారేపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలును జిల్లా సంక్షేమ అధికారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, వంట విధానం, వంటశాల పరిశుభ్రతపై ఆరా తీశారు. వంట నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని, వంట చేసే సమయంలో చేతులకు గ్లౌజులు ధరించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే విధానాన్ని కూడా పరిశీలించిన డీడబ్ల్యూఓ, ఆహార తయారీ నుంచి వడ్డించే వరకు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాల సీలింగ్, మరుగుదొడ్ల మరమ్మతులతో పాటు విద్యార్థుల భద్రత కోసం ప్రహరీ నిర్మించాలని ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ వినతిపత్రం సమర్పించారు. సమస్యలను పరిశీలించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని డీడబ్ల్యూఓ హామీ ఇచ్చారు. ఆమె వెంట కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కె.ఉమా, సూపర్‌వైజర్లు సత్యశీలా, విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ ఉన్నారు.

## సినీ నటుడు నాని గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

పసుపు,కుంకుమ,చీర,సారె సమర్పించి మొక్కులు చెల్లించిన నటుడు నానిలి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్29(లోకల్ గైడ్ న్యూస్) :** ది ప్యారడైజ్' సినిమాలో నటించిన ప్రముఖ సినీ నటుడు నాని, ఆ సినిమా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మంగళవారం ములుగు జిల్లాలో పర్యటించారు. ఉదయం 11 గంటల సమయంలో జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. సినీ బృందం గట్టమ్మ ఆలయానికి చేరుకోగానే టీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఘన స్వాగతం పలికారు. అనంతరం నాని గట్టమ్మ తల్లికి పసుపు, కుంకుమ, చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేడారంలోని సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకునేందుకు సినీ బృందం బయలుదేరింది.అనంతరం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారానికి చేరుకున్న 'ది ప్యారడైజ్' సినీ బృందానికి గిరిజన పూజారులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం నాని తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించారు. గద్దెల ప్రాంతానికి చేరుకున్న సినీ బృందానికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాని సమ్మక్క-సారలమ్మ తల్లులకు పసుపు, కుంకుమ, చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నానితో పాటు మరో నటుడు సంపూర్ణేష్ బాబు, సినీ నిర్మాత సుధాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తదితరులు ఉన్నారు.

# ఈ నెల 1న జాబ్ మేళా...
## జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం, సెప్టెంబర్- 29: లోకల్ గైడ్ :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు అక్టోబర్ 1 న (గురువారం) జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళా స్థానిక టీటీడీసీ (హవేలీ రెస్టారెంట్ ఎదురుగా) లో చేపడుతున్నట్లు అన్నారు. ఫ్లిప్కార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ & డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఖాళీలు 20 వున్నట్లు, విద్యార్హత ఎస్సెస్సి (పదో తరగతి) ఉత్తీర్ణత లేదా ఆపైన ఉండాలని, వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉన్న పురుషులు/మహిళలు అర్హులని, జీతం నెలకు 17,000 రూపాయలు + ఇన్సెంటివ్‌లు ఇవ్వబడతాయని ఉపాధి అధికారిణి అన్నారు. అభ్యర్థులకు తప్పనిసరిగా ద్విచక్ర వాహనం (బైక్) ఉండాలని, ఖాళీలు ఖమ్మంలోనే ఉంటాయని, అర్హత, ఆసక్తి ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో అక్టోబర్ 1 న (గురువారం) ఉదయం 10.00 గంటలకు టీటీడీసీ వద్ద జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జన్మదిన వేడుకల్లో సేవా బాట

పగడాల నాగరాజు జన్మదినం సందర్భంగా గాదెపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**కారేపల్లి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగకరమైన సామగ్రిని పంపిణీ చేశారు. మద్దెబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. విద్యార్థుల చదువుకు తోడ్పడేలా అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్యా ధనలక్ష్మి, కోటేశ్వరరావు, ఉస్మాన్ ఉమారాణి, కెళ్లోత్ సూర్యకుమార్, నన్నెబోయిన వెంకటేశ్వర్లు, మేకల చిన్న నారాయణ, శేఖర్, ఉపేందర్, సురేష్, షకీల్, జంపయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మనీషా ఓదార్పు

కారేపల్లిలో మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకురాలు





**కారేపల్లి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బాణోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ ఇటీవల మృతిచెందిన పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు చింతల సంపత్ తండ్రి చింతల హనుమంతు గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తెలిపారు. అలాగే ఇటీవల మృతి చెందిన పాలెక కొమరమ్మ కుటుంబాన్ని మనీషా పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజలు, పార్టీ శ్రేణులతో మమేకమై వారి కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీతో టీకే రమేష్‌కు ఘన నివాళి

ఆత్మీయ మిత్రుడి మృతికి సుల్తానాబాద్ మండల విలేకరుల నివాళి



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్):** మనతో కలిసి ఎన్నో ఏళ్లుగా జర్నలిజం రంగంలో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు టీకే రమేష్ మృతికి సుల్తానాబాద్ మండల విలేకరుల మిత్ర బృందం ఘనంగా నివాళులర్పించింది. సోమవారం రాత్రి విలేకరుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ టీకే రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు మాట్లాడుతూ రమేష్ మృతి జర్నలిజం రంగానికి, ముఖ్యంగా సుల్తానాబాద్ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆత్మీయ సహచరుడిని కోల్పోవడం తమకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని విలేకరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న దాదాపు 35 మంది విలేకరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలోని వరి
## పొలాలను పరిశీలించిన సమన్వయ కర్త:ఈటెల



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట సెప్టెంబర్ 29:** నారాయణపేట మండలం సింగారం గ్రామంలోని వరి పొలాలను టి ఆర్ వి కే.నారాయణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా వరి పంటను పరిశీలించి ఆకుమచ్చ తెగులు ను గుర్తించారు. పంట త్వరగా కోలుకునేం దుకు తగిన సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను రైతులకు సూచించారు. అలాగే వరి పంటలో యూరియా వినియోగం, సరైన మోతాదు మరియు సకాలంలో యూరియా దరఖాస్తు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. పంట ఎదుగుదల దశను బట్టి పోషకాలను సమయా నుకూలంగా అందించాలని సూచించారు.ఈ క్షేత్ర సంద ర్శనలో ఏఈఓ అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# వాలీబాల్ లో సత్తా చాటిన జాజాపూర్ విద్యార్థులు

ఉమ్మడి జిల్లాకు ఎంపిక



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట సెప్టెంబర్ 29:** నారాయణపేట మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలు నిర్వ హించారు.ఈ వాలీబాల్ పోటీలలో ఉమ్మడి జిల్లాకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యా ర్థులు ఎంపికైనారని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భారతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతు చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో ముఖ్యం. క్రీడల వల్ల శారీర క దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పెరుగు తాయన్నారు. మన పాఠశా ల విద్యార్థులు జిల్లా స్థాయి లో అద్భుత ప్రతిభ కనబ రచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి రాష్ట్ర స్థాయికి వెళ్లాలని పట్టుదలతో కృషి చేయా లని అన్నారు.ఉమ్మడి జిల్లాకుఎంపికైన వారిలో కార్తి కిరణ్ కుమార్ - అండర్ 17 (బాలురు)త్రివేణి - అండర్ 17 (బాలికలు) నీలి సాయి కిషోర్ - అండర్ 14 (బాలురు)ఓ. చరణ్ - అండర్ 14 (బాలురు) విద్యార్థులు ఉన్నారు. ఉమ్మడి జిల్లాకు ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ కే సంగీత ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ సర్పంచ్లుప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యా య బృందం భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ ప్రతాప్ నిర్మల శశిరేఖ మంగళ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట సెప్టెంబర్ 29 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యా లయంలోని పరిపాలనా కార్యకలాపాలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహ ణ, వివిధ అభివృద్ధి కార్య క్రమాలకు సంబంధించిన ఫైళ్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా ముందుగా కార్యా లయంలోని అధికారులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, సిబ్బంది సమయపాలనతో విధు లకు హాజరవుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో వివిధ అంశాలకు సంబం ధించి నిర్వహిస్తున్న ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగ తిపై అధికారులను వివరా లు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిజిటలైజ్ రికార్డు గదిని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాత రెవె న్యూ రికార్డుల డిజిటలై జేషన్, భద్రపరిచే విధానం, రికార్డుల అందుబాటు తదితర అంశాలపై వివ రాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను క్రమ బద్ధంగా నిర్వహిస్తూ, అవ సరమైన సమయంలో సులభంగా అందుబాటు లోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకా నికి సంబంధించిన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షిం చారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించి, సంబంధిత అధికారులు, భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీవో రమేష్ ను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇప్పటి వరకు విధుల నిర్వహం చిన ఆర్డీవోల వివరాలతో కూడిన జాబితా బోర్డును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయానికి సంబం ధించిన చారిత్రక, పరిపా లనా వివరాలను ఆమె ఆసక్తిగా పరిశీలించారు. ప్రజలకు అందించే రెవెన్యూ సేవల్లో జాప్యం లేకుండా చూడాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యా దులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, సమ యపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పేర్కొన్నా రు.కార్యాలయంలో రికా ర్డుల నిర్వహణ, ఫైళ్ల పరిష్కారం, భూ సంబం ధిత అంశాలు, ప్రజా సమ స్యల పరిష్కారంపై నిరం తర పర్యవేక్షణ కొనసా గించాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు.

# పేట టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ లింగయ్య



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట సెప్టెంబర్ 29 :** నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మంగళ వారం సందర్శించి, పోలీస్ స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వ హణ, సిబ్బంది విధులు తదితర అంశాలను సమ గ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లోని రికా ర్డులు, క్రైమ్ వివరాలు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతి,సి సి టి ఎన్ ఎస్ లో కేసుల నమో దు, బీట్ వ్యవస్థ, ఫిర్యాదు ల స్వీకరణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా డీఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, శాస్త్రీయ ఆధారాలను సేకరించి ప్రతి కేసును సమగ్రంగా దర్యాప్తు చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని, కోర్టు కేసుల్లో సమన్వయంతో పనిచేసి నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సున్నితంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరిగే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సీసీ కెమెరాల పనితీరు, ఆయుధాలు, ప్రభుత్వ ఆస్తుల భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు బీట్ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సైబర్ నేరాలు,ఎన్ డి పి ఎస్ నేరాలపై ప్రజలకు విస్తృత వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ చెప్పవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించాలని డీఎస్పీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ నారాయ ణపేట పోలీస్ స్టేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ శివశంకర్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై గాయత్రి, పోలీసు సిబంది తది తరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవనానికి భూమి పూజ



**నారాయణ పేట సెప్టెంబర్ 29: (లోకల్ గైడ్ న్యూస్):** మాగనూరు మండల పరిధిలో ని మందిపల్లి గ్రామంలో మంగళవారం మహిళా సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ రఘునాథ్ రెడ్డి భూమి పూజచేశారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ రఘు నాథ్ రెడ్డి మాట్లాడుతు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పార్టీ లకతీతంగా కలసి పని చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివా సులు, జీపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి కురుమూర్తి,వార్డ్ సభ్యులు, బుక్ కీపర్ సూర్య నారా యణ, గ్రామ పెద్దలు తదిత రులు పాల్గొన్నారు,

# టి ఆర్ ఎస్ లో చేరిన ఉలిగుండం పటేల్ అనంత్ రెడ్డి,అనుచరులు



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట సెప్టెంబర్ 29 :** నారాయణపేట జిల్లా దామర గిద్ద మండలం ఉలిగుండం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పటేల్ అనంత్ రెడ్డి,ఆయన అనుచరులు మంగళవారం హైదరాబాద్ లో టి ఆర్ ఎస్ అధినేత్రి కవిత సమక్షంలో తెలంగా ణ రక్షణ కవిత అక్క పార్టీ కండువా కప్పి అనంత్ రెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పార్టీ సిద్ధాం తాలను పాటిస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంత్ రెడ్డి పార్టీలో చేరడం పట్ల తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన చేరికతో దామర గిద్ద మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినం సందర్భంగా అవగాహన



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట, సెప్టెంబర్ 29:** అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం--2026 వారోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,జిల్లా సంక్షేమ శాఖ, నారాయణపేట సంయుక్త ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ,వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-- 2007పై అవగాహన కార్య క్రమాన్ని నారాయణ పేటలోని ప్రభుత్వ డే కేర్ సెంటర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా వయోవృ ద్ధులకు చట్టం ద్వారా కల్పించబడిన హక్కులు, రక్షణ, సంక్షేమం, న్యాయ సహాయం మరియు వృద్ధుల సంరక్షణకు సంబంధించిన చట్టపర రమైన అంశాలపై అవగా హన కల్పించారు. వయో వృద్ధులు తమకు ఎదుర య్యే సమస్యలను సంబం ధిత అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.వయోవృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు మరియు సమాజం గౌరవం, బాధ్యత, ఆప్యాయత సంరక్షణతో వ్యవహరించా ల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వివరించారు. వయోవృద్ధులకు సురక్షిత మైన, గౌరవప్రదమైన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వ శాఖలు సంబంధిత సంస్థ లు సమన్వయంతో పనిచే స్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్,ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ సాయి ఉలిగిండం, డాక్టర్ తిరుపతయ్య, జూనియర్ అడ్వకేట్ క్రాంతి కుమార్, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది వయోవృద్ధులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 న జూనియర్ బాలికల కబడ్డీ ఎంపికలు



**(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట సెప్టెంబర్ 29 :** నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ అక్టోబర్ 2న ఉదయం 9 గంటలకు మినీ స్టేడియం గ్రౌండ్ నారా యణపేట్ లో జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు ఎంపికలు నిర్వహించడం దునని జిల్లా అధ్యక్ష కార్య దర్శులు గోటూర్ నాగేశ్వ రెడ్డి, చెన్నారం వెంకటప్ప తెలిపారు. నారాయణపేట జిల్లా జట్టుకు ఎంపిక కాబడిన జూనియర్ బాలికలకు తేదీ 10 నుంచి 12 వరకు మినీ స్టేడియం అశ్వారావుపేట భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా యందు నిర్వహించబడునని తెలిపారు. జూనియర్ బాలికలకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో నారాయ ణపేట జిల్లా తరఫున పాల్గొంటారన్నారు.ఈ నారాయణపేట జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొనా ల్సిందిగా కోరారు. అర్హత బాలికల బరువు 65కేజీల లోపు కలిగి వయస్సు 30 -11- 2006 తర్వాత పుట్టి న వారు అర్హులని క్రీడాకారు లు పదోతరగతి మెమో ఆధార్ కార్డు తీసుకురావా లన్నారు. వివరాలకు 9491489754 నెంబర్ ను సంప్రదించాలని కోరారు

# రేగులగూడెం అభివృద్ధికి తొలి అడుగు

సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి ఆధ్వర్యంలో గ్రామసభ.. వనరుల పటాలపై ప్రభుత్వ అధికారుల అవగాహన




**కారేపల్లి , సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** రేగులగూడెం గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధికి తొలి అడుగుగా వీబీజీ--రామ్‌జీ పథకం కింద తొలి గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి, కార్యదర్శి జనం రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ అధికారులు గ్రామ పటం, వనరుల పటం రూపకల్పన, గ్రామాభివృద్ధి ప్రణాళికపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళిక రూపొందించే విధానాన్ని అధికారులు వివరించారు. గ్రామ అవసరాలను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. రహదారులు, పారిశుద్ధ్యం, కాలువలు, తాగునీరు, సాగునీరు, పచ్చదనం తదితర అంశాలపై ప్రజల సూచనలు, అభిప్రాయాలను సేకరించారు. గ్రామస్తులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, అవసరమైన అభివృద్ధి పనులను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళికలు రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్థాయి ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు అవకాశం

ఫారం--18తో దరఖాస్తు చేసుకోవాలి : తహసీల్దార్ వెంకటేశ్వర్లు



**కారేపల్లి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని సింగరేణి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 01-11-2026 నాటికి మూడు సంవత్సరాల క్రితం, అంటే 01-11-2023 నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉన్న వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. గత పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదై ఉన్న వారు కూడా ఫారం--18 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు.

# యాచారంలో అన్నపై తమ్ముడు దాడికి యత్నం




**ఇబ్రహీంపట్నం/ యాచారం సెప్టెంబర్ 29 ( లోకల్ గైడ్ ):** యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్నపై తమ్ముడు కత్తితో దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది. బాలరాజు, రవిశంకర్ అన్నదమ్ములు కాగా.. తన అన్న బాలరాజుపై రవిశంకర్ దాడికి ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలోనూ బాలరాజుపై హత్యాయత్నానికి ప్రయత్నించాడని చెబుతున్నారు. నిన్న మరోసారి దాడికి యత్నించగా స్థానికులు అడ్డుకున్నట్లు సమాచారం. ఈరోజు రవిశంకర్ పెద్ద కత్తితో బాలరాజుపై దాడికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు బాలరాజును రక్షించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న యాచారం పోలీసులు రవిశంకర్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని బాలరాజు పోలీసులను కోరుతున్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## గురుకుల విద్యాసంస్థలలో మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు భద్రత కరువు!

సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్29 ( లోకల్ గైడ్ ) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చర్లపటేల్‌గూడ బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో మహిళా సిబ్బంది, విద్యార్థులపై డాటా ఎంట్రీ ఆపరేటర్ లైంగిక వేధింపులు!? ఫిర్యాదులపై స్పందించని విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధి తీరుపై సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆగ్రహం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం: చర్లపటేల్‌గూడలోని బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన తీవ్ర ఆరోపణలు, లైంగిక వేధింపులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి క్యాంపస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీలత తో మాట్లాడి క్యాంపస్‌లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, సిబ్బంది నుంచి సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థాయిలో స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని సబితా ఇంద్రారెడ్డి , మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని వారు స్పష్టం చేశారు. విద్యార్థులపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు నిజమైతే, వాటిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఈ రోజు బీఆర్ఎస్ బృందం వస్తుందని తెలిసి క్యాంపస్ కు రాకుండా తప్పించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే మహిళల క్యాంపస్ లో పురుష సిబ్బందిని ఎలా నియమించారని ప్రశ్నించారు.విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈ ఘటనపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించుకుని, విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని సబితా ఇంద్రారెడ్డి , మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల కళ్లల్లో వెలుగులు నింపుతున్న లయన్స్ క్లబ్

జెడ్పీ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

15 మందికి ఉచితంగా కళ్లద్దాలు అవసరం: కంటి వైద్యులు




**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 29:** విద్యార్థుల్లో చిన్న వయసులోనే పెరుగుతున్న కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, లయన్స్ క్లబ్ సభ్యులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలను ఎక్కువగా చూడకుండా కళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దృష్టిలోపం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు కంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కళ్లను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కంటి సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 180 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, 15 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. అవసరమైన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లద్దాలు అందించనున్నట్లు తెలిపారు.లయన్స్ క్లబ్ ప్రజాసేవా కార్యక్రమాల్లో భాగంగా భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని క్లబ్ పీఆర్వో పాషా తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మధుకర్, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబరు 29 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ఘనంగా ముగిశాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి స్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, నోడల్ ఆఫీసర్ శోభారాణి, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ ప్రణయ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నత్త నడకన రేగడి చిల్కమర్రి రోడ్ బ్రిడ్జి నిర్మాణ పనులు..

దసరా నాటి కైన పూర్తి కాబడి ప్రజా రవాణ కష్టాలు తీరేనా........

ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులోకి వచ్చేనా...





**లోకల్ గైడ్ న్యూస్ 29 కొందుర్గ్.. :** రేగడి చిల్కమర్రికి రోడ్డుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా,నత్త నడకన సాగుతూ ఆ రోడ్డు రవాణ మార్గముపై అథార పడ్డ ప్రజలకు నిరాశకు గురిచేస్తూ గడచిన ఆరు నెలలుగా ,రవాణ అవ్యవస్థ అస్తమస్తమైతీవ్ర.ప్రజా ప్రయాణ ఇబ్బందులు అధిక మయ్యాయి, ప్రభుత్వం రోజువారీ ప్రజా రవాణా మార్గాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ,నిర్మాణ పనులు సాగించాలని చెబుతున గుత్తా దారు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఇప్పటికే 5 రకాల బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి కాబడ్డ ప్రయాణికులకు అందుబాటులోకి.తీసుకు రాకుండా నిర్లక్ష్యంగా.వ్యవహరిస్తూ ప్రయాణికుల ఇబ్బందులను తీర్చలేక పోతున్నారు.ఇప్పటి కైన సంబంధింత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి దసరా పండగ కల్లా రోడ్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి ఆర్టీసీ బస్సు సౌకర్యాలను పునరుద్ధరించాలని విద్యార్థుల చదువులకు పెద్ద ఆసుపత్రి కోసం నగరాలకు వెళ్ళే రోగులకు వ్యవసాయ రైతులకు రోజువారీ కూలీలకు ప్రయాణ ఇబ్బందులు సత్వరమే తీర్చాలని ప్రయాణికులు ప్రజలు..కోరుతున్నారు..

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు:

జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29 :** ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్ల ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, సీసీఐ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతు సంఘాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ రెండో వారంలో సీసీఐ, ప్రైవేట్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లుల వివరాలను యాప్‌లో నమోదు చేసి, రైతులను సంబంధిత మిల్లులకు ట్యాగింగ్ చేసే ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, తూకం తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో మాయిశ్చర్ మీటర్లను సక్రమంగా వినియోగించేలా వీఓలు, గ్రేడర్లు, సీసీఐ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులు, వీఓలు, గ్రేడర్లతో స్థానిక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి తేమ శాతం కొలతల్లో పారదర్శకత పాటించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి వ్యవసాయ, మార్కెటింగ్, సీసీఐ అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పత్తి రవాణాకు సంబంధించి ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారులు, గ్రామపంచాయతీ రహదారుల పరిస్థితిని సమీక్షించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డుల్లో తూకం, షెడ్లు, నీరు తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జిన్నింగ్ మిల్లుల్లో కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేసే ప్రాంతాలు, ప్రవేశ ద్వారాల వద్ద సీసీ కెమెరాలు 100 శాతం పనిచేసేలా చూసి రికార్డులను భద్రపరచాలని సూచించారు. పత్తి మిల్లుల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్న ట్రేడర్లు, మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా రైతుల నుంచే కొనుగోళ్లు జరిగేలా చూడాలని సూచించారు. గతేడాది కంప్యూటర్ ఎంట్రీల సమయంలో చోటుచేసుకున్న పొరపాట్లు పునరావృతం కాకుండా సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పత్తి కొనుగోళ్ల సీజన్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, మార్కెట్‌కు వచ్చే రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. మార్కెట్ పరిసరాల్లో మున్సిపాలిటీ, జిన్నింగ్ అసోసియేషన్, సీఎస్‌ఆర్ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సీజన్ పూర్తయ్యే వరకు రాత్రివేళ పోలీసు పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు, ఎన్‌ఓసీలు, అగ్నిమాపక పరికరాల పనితీరును తనిఖీ చేయాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మార్కెట్ యార్డుకు వచ్చే మహిళా రైతులకు ప్రత్యేక టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. మార్కెట్ సమీపంలోని ప్రాంతాల దృష్ట్యా రైతులు, మహిళలకు భద్రత కల్పించేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పత్తి తడిసి రైతులు నష్టపోకుండా మార్కెట్‌కు తీసుకొచ్చిన పత్తిని సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలువురు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని మార్కెట్ యార్డుల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. అనంతరం.. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా కలెక్టర్, ఎస్పీ ని పలువురు రైతు సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఉట్నూర్ సబ్ కలెక్టర్ కొయ్యాడ ప్రణయ్ కుమార్, మార్కెటింగ్ ఏడీ గజానంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, సి సి ఐ బ్రాంచ్ మేనేజర్ పునీత, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, కమిషన్ ఏజెంట్లు, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులపై చర్యలు కాదు.. ఆసుపత్రి అభివృద్ధికే డబ్బాల తొలగింపు

ప్రజలకు అసౌకర్యం కలగకుండా పాత గేటు పునరుద్ధరణ..

పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు

అన్ని వర్గాలు, పార్టీల సహకారంతో

ఆమనగల్లు అభివృద్ధికి కృషి: మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 29:** ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చిరు వ్యాపారుల డబ్బాల తొలగింపుపై జరుగుతున్న చర్చకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. పత్య నాయక్ వివరణ ఇచ్చారు. చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మున్సిపాలిటీకి లేదని, నిర్మాణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి గతంలో ఉన్న రెండో గేటును పునరుద్ధరించడంతో పాటు భవిష్యత్తులో ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు పార్కింగ్, రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చేయడంలో భాగంగానే డబ్బాలను తొలగించాల్సి వచ్చిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఈ చర్యలు చేపట్టినట్లు పత్య నాయక్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనుల్లో భాగంగా గతంలో ఉన్న గేటును పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.17.50 కోట్ల వ్యయం ఉన్నట్లు గతంలో ప్రకటించగా, ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.20 డబ్బాల్లో ఐదుగురే స్వయం ఉపాధిఆసుపత్రి వద్ద మొత్తం 20 చిరు వ్యాపారుల డబ్బాలు ఉండగా, వాటిలో ఐదుగురు మాత్రమే స్వయంగా వ్యాపారం చేసుకుంటున్నారని, మిగిలిన 15 డబ్బాలను ఇతరులకు అద్దెకు ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ అంశాన్ని ఎవరినీ విమర్శించడానికి ప్రస్తావించడం లేదని, అయితే ప్రజా అవసరాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వాస్తవ పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయాలనే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి గానీ, మున్సిపల్ పాలకవర్గానికి గానీ లేదన్నారు. గత పాలకవర్గం హయాంలోనూ రోడ్డు విస్తరణలో భాగంగా రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు, అలాగే పోలీస్‌స్టేషన్ వెనుక మాదుగుల రోడ్డు, బీసీ హాస్టల్ సమీపంలో ఉన్న డబ్బాలను తొలగించిన విషయాన్ని గుర్తుచేశారు.అభివృద్ధికి అన్ని పార్టీల సహకారం అవసరంముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లులో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని పత్య నాయక్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన మరిన్ని వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఆమనగల్లు అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని పత్య నాయక్ కోరారు. పట్టణ అభివృద్ధిలో ఎక్కడా నిర్లక్ష్యం జరగకుండా అన్ని రాజకీయ పార్టీలను, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరిస్తే ఆమనగల్లు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీను, మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, అలీం, పులికంటి మైసయ్య, దేవరశెట్టి మహేష్, ధోని కుమార్‌గౌడ్, సురేష్ నాయక్, ఫిరోజ్, శివ, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల డబ్బాల కూల్చివేతపై ఆచారి ఆగ్రహం

పేదల జీవనోపాధిని దెబ్బతీస్తే ఊరుకునేది లేదు

బాధితులకు అండగా పోరాటం కొనసాగిస్తాం: తల్లోజు ఆచారి






**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 29 :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో చిరు వ్యాపారుల డబ్బాలు, దుకాణాలను తొలగించడంపై బీజేపీ జాతీయ నాయకులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేయడం సరికాదని, పేదల జీవనోపాధిని దెబ్బతీసే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధిత చిరు వ్యాపారులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆచారి పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ దుకాణాలు, ఇస్త్రీ దుకాణాలు, మెకానిక్ షాపులు తదితర చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేదలపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం, సంబంధిత ప్రక్రియ లేకుండా దుకాణాలను తొలగించే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు.

గతంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు కృషి

జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో చిరు వ్యాపారులకు నష్టం కలగకుండా గతంలోనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తాము కృషి చేశామని ఆచారి గుర్తుచేశారు. ఆమనగల్లులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి చిరు వ్యాపారులకు దుకాణాలు అందించాలని ప్రయత్నించామని, అయితే అప్పట్లో కొందరు అందుకు వ్యతిరేకించడంతో ఆ ప్రయత్నం ముందుకు సాగలేదన్నారు. అనంతరం పలువురు చిరు వ్యాపారులు హైదరాబాద్‌కు వలస వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా చిరు వ్యాపారులను రోడ్డున పడేయకుండా వారికి ప్రత్యామ్నాయ స్థలాలు, దుకాణాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. పేదల జీవనోపాధికి భంగం కలిగించే చర్యలను వెంటనే నిలిపివేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అధికారులతో ఆచారి చర్చ

నిరసన సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లుతో, మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డితో తల్లోజు ఆచారి మాట్లాడి చిరు వ్యాపారుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు చిరు వ్యాపారులకు అండగా ఉంటారని ఆచారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జెడ్పీటీసీ, రాష్ట్ర బీజేపీ నాయకులు కండె హరిప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి గౌడ్, కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, సునీత ప్రశాంత్, ఎర్రవోలు మహేష్, నిరంజన్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ దుడ్డు కృష్ణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చిరు వ్యాపారులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## సింగంపల్లికి అనుకూల సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామ సర్పంచ్ సనమోని సత్యం వినతి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 29 :** ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామానికి ప్రజలు, విద్యార్థులు, మహిళలకు అనుకూలమైన సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ సనమోని సత్యం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సింగంపల్లి గ్రామానికి ప్రస్తుతం ఒక బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ, దాని రాకపోకల సమయాలు గ్రామ ప్రజలకు అనుకూలంగా లేవని సర్పంచ్ తెలిపారు. రాత్రి సుమారు 10 గంటలకు గ్రామానికి చేరుకుని, ఉదయం 5 గంటలకు తిరిగి వెళ్లే విధంగా బస్సు ఉండటంతో విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య బస్సు రాకపోకలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మాల్ నుంచి ఆమనగల్లు వచ్చే బస్సు సింగంపల్లి గేట్ మీదుగా వెళ్తున్నప్పటికీ, గ్రామంలోకి తీసుకురావడం వల్ల సుమారు రెండు కిలోమీటర్ల దూరం అదనంగా పెరుగుతుందని తెలిపారు. కావున ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి సింగంపల్లి గ్రామానికి నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామ ప్రజల ఇబ్బందులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సనమోని సత్యం ఎమ్మెల్యేను కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల మక్తల్ నియోజకవర్గ ఇంచార్జీగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి



**నారాయణపేట సెప్టెంబర్ 29 :** త్వరలో జరుగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్ని కల ప్రక్రియలో భాగంగా మక్తల్ నియోజకవర్గ ఇంచా ర్జీగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ని నియమిస్తున్నట్లు మహా బూబ్నగర్ పార్లమెంటుస భ్యురాలు డీకే అరుణమ్మ తెలిపారు.అదేవిదంగా సహా ఇంచార్జీలుగా కర్నె స్వామి ,జిందే జ్యోతి శ్రీనివాస్, జయానంద్ రెడ్డి లను నియమించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పట్ట భద్రుల ఎన్రోల్ మెంట్ ప్రక్రి యలో మక్తల్ నియోజక వర్గంలోని ఏడు మండలా లలోని పట్టభద్రులను గుర్తిం చి వారి పేర్లను ఓట ర్లుగా నమోదు చేసే విష యంలో రాజీ పడకుండా పని చేయాలనీ డీకే అరుణమ్మ సూచించారు. ఈ సందర్భంగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడు తూ మక్తల్ నియోజక వర్గంలోని అన్ని మండలాల లోని పట్టబద్రులను గుర్తిం చి ఎన్రోల్ మెంట్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.మాపై నమ్మక ముంచి ముందుకు నడిపి స్తున్న అరుణమ్మ కు హృద యపూర్వక అభినందనలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమల్లి రంగారెడ్డి


# రైతుల పొలాల్లో అధికా రుల జులుం

### హై కోర్ట్ ఆర్డర్ బెఖాతార్



**నారాయణపేట సెప్టెంబర్ 29 :** మండల కేంద్రం మాగ నూరు గుండా నిర్మించను న్న భారత్ మాల రహదారి నిర్మాణ భూముల్లో అధికా రులు దౌర్జన్యానికి వడిగ ట్టారు.మాగనూరు బైపాస్ కోసం సేకరించిన భూము లకు సరైన ధర ప్రభుత్వం నిర్ణయించకపోవడంతో బాధిత రైతులు ఇటీవల కోర్టును ఆశ్రయించడం జరి గింది. బాధితుల విన్నపం న్యాయం ఉండడాన్ని గమనించిన కోర్టు వీరికి స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఆర్డర్ ప్రకారం బైపాస్ భూ ముల్లో ఎలాంటి పనులు చేపట్టకూడదని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు దౌర్జన్యంగా పనులు చేసేం దుకు గత వారం రోజులుగా జరుపుతున్న ప్రయత్నాన్ని బాధిత రైతులు అడ్డుకుం టూ వస్తున్నారు. ఇదే క్రమంలో మంగళవారం కూడా రెవిన్యూ, ఎన్ హెచ్ ఎ అధికారులు పెద్ద సంఖ్య లో మాగనూరు మక్తల్ ఉట్కూర్ నారాయణపేట్ స్టేషనులకు చెందిన పోలీ సులను వెంట తీసుకొని వచ్చి సర్వే నంబర్ లు 183, 184 సర్వే నంబర్లలో పనులకు ఉపక్రమించగా రైతుల అడ్డుకోవడం జరి గింది. ఇదే విషయమై బాధి త రైతులు మంగళవారం ఉదయం స్థానిక తాసిల్దార్ మాగనూరు పోలీసులకు కోర్టు స్టే ఆర్డర్ కాపీలను అందించి తమ పొలాల్లో ఎలాంటి పనులు చేపట్ట కూడదని విన్నవించుకు న్నప్పటికీ వారు దౌర్జన్యంగా పొలాల పైకి రావడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు అధికారులకు కొంతసేపు తీవ్ర వాగ్వివాదం జరిగింది ఎంతసేపటికి రైతులు పనులు జరగని వ్వకపోవడంతో సంబంధిత అధికారులు చేసేదిలేక తిరిగి వెళ్ళిపోయారు.

## ఎస్సీ, బీసీ విద్యార్థుల ఉపకార వేతనాల దర ఖాస్తులు ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలి



**నారాయణపేట సెప్టెంబర్ 29:** : విద్యా సంవత్సరం 2037బి27కు సంబంధించి ఎస్సీ, బీసీ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల కోసం 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన విద్యార్థుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పూర్తి చేయించాలని జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులుప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన హెచ్ ఎం ల సమావేశంలో డీ ఈ ఓ మాట్లాడుతూవిద్యార్థుల ఉపకార వేతనాల దరఖా స్తు ప్రక్రియలో భాగంగా బయోమెట్రిక్ ఆథెంటికేషన్, ఆధార్ సీడింగ్ తప్పనిస రిగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని వివరాలను సక్రమంగా నమోదు చేసి, బయోమె ట్రిక్ ఆథెంటికేషన్, ఆధార్ సీడింగ్ పూర్తయిన దర ఖాస్తులను సంబంధిత జిల్లా కార్యాలయాలకు పంపించాలని ప్రధానోపా ధ్యాయులకు ఆయన సూచించారు.అర్హులైన ఏ విద్యార్థి ఉపకార వేతనానికి దూరం కాకుండా ప్రధానోపా ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, దరఖాస్తుల ప్రక్రియను నిర్ణీత సమ యంలో పూర్తి చేయించా లని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, హెచ్ ఎం లు పాల్గొన్నారు.

## దివంగత నేత నల్లెల కుమారస్వామి సేవలు చిరస్మరణీయం

### కాంగ్రెస్ పార్టీకి, ములుగు జిల్లా సాధన ఉద్యమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి: మంత్రి సీతక్క



**ములుగు జిల్లా( లోకల్ గైడ్ ) :** ములుగు: దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ నల్లెల కుమారస్వామి జయంతి సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, నల్లెల కుమారస్వామి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు, పార్టీ సిద్ధాంతాల కోసం ఆయన సాగించిన నిరంతర పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన అహర్నిశలు కృషి చేశారని, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన నాయకుడిగా కుమారన్న ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ములుగు ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం కుమారస్వామి ముందుండి పోరాడారని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ములుగు జిల్లా సాధన ఉద్యమంలో ఆయన కీలకంగా వ్యవహరించి, ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో, ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో విశేష కృషి చేశారని తెలిపారు. జిల్లా సాధన కోసం వివిధ వర్గాలు, రాజకీయ శక్తులను సమన్వయం చేస్తూ ఉద్యమానికి బలమైన నాయకత్వం అందించారని పేర్కొన్నారు.ములుగు జిల్లా ఏర్పాటులో ప్రజా ఉద్యమాలు, వివిధ వర్గాల భాగస్వామ్యం కీలకంగా ఉన్నప్పటికీ, కుమారస్వామి వంటి నాయకులు ఉద్యమాన్ని రాజకీయంగా సమన్వయం చేసి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో చేసిన కృషి ప్రత్యేకంగా స్మరించుకోవాల్సినదని అన్నారు. కుమారస్వామి కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, ములుగు ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ప్రజల కోసం నిరంతరం పనిచేసిన ప్రజానాయకుడని మంత్రి సీతక్క కొనియాడారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కుమారస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి, ములుగు ప్రాంతానికి తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు. ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని, పార్టీ కోసం కలిసి పనిచేసిన రోజులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నల్లెల కుమారస్వామి సేవలు, త్యాగాలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర ములుగు జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని నల్లెల కుమారస్వామి కి ఘన నివాళులు అర్పించారు.

# మట్టి మాఫియాపై ఉక్కుపాదం.. నా పేరు వాడితే ఊరుకోను

### ఇబ్రహీంపట్నం చైర్మన్ సుదర్శన్ రెడ్డి వార్నింగ్

### ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు జరిపితే క్రిమినల్ కేసులు

### అక్రమార్కులతో నాకెలాంటి సంబంధం లేదు: స్పష్టం చేసిన చైర్మన్

### అక్రమాలు కనిపిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలని పిలుపు




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29( లోకల్ గైడ్ ) :** మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ముఖ్యంగా సీతారాంపేట పరిసరాల్లోని సర్కారు స్థలాల్లో కొందరు అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తూ, తన పేరును వాడుకుంటున్నారన్న ప్రచారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై స్పష్టతనిచ్చిన సుదర్శన్ రెడ్డి.. అక్రమ మట్టి వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. తన పేరు చెప్పుకుని స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను ధ్వంసం చేస్తే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన భూములను కాపాడటంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపే వారిపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారుల సహకారంతో ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. సీతారాంపేటతో పాటు పట్టణ పరిధిలో ఎక్కడైనా అనుమతి లేని మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే స్థానిక మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని పట్టణ ప్రజలను కోరారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, సహజ వనరులను దోచుకున్నా ఉపేక్షించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# అందరి భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యం...

**చెబితేనే పనులు చేస్తామనే ధోరణిని వీడనాడాలి...**

**అధికారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిర్దేశం..**

**ప్రభుత్వ నిర్దేశం మేరకు కరెంటు సరఫరా జరగాలనిఆదేశం.. అనవసరంగా కరెంటు కోతలు విధిస్తే చర్యలుంటాయని హెచ్చరిక..**

**దోపిడి చేసే ప్రైవేటు ఆస్పత్రులకు కళ్లెం వేయాల్సి ఉందన్న ఎమ్మెల్యే..**

**ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచన...**

**ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే లిమల్ రెడ్డి రంగారెడ్డి సమీక్ష......**






**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29( లోకల్ గైడ్ ) :** ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును ఆరా తీసిన ఎమ్మెల్యే... క్షేత్రస్థాయిలో శాఖల పనితీరుపై కీలక సూచనలు చేశారు.

వారంలో ఒక్కసారే కరెంటు మెయింటెనెన్స్...

ప్రభుత్వం చేస్తున్న సరఫరా మేరకు క్షేత్రస్థాయిలో కరెంటు సప్లై జరగాల్సిన అవసరం ఉందని మల్‌రెడ్డి సూచించారు. చిన్నచిన్న పనులకు కరెంటు కట్ చేయటం, పై నుంచి సరఫరా అవుతున్నప్పటికీ వివిధ కారణాలతో సబ్‌స్టేషన్ల వద్ద సరఫరా నిలిపివేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. ఇకపై తీరు మార్చుకోవాలని చెప్పిన ఎమ్మెల్యే... వారంలో ఒక్కరోజు అది కూడా రెండు గంటలు మాత్రమే మెయింటెనెన్స్‌కు కేటాయించాలని చెప్పారు. మిగతా రోజుల్లో కరెంటు ఆపేస్తే, సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మల్ రెడ్డి హెచ్చరించారు.

ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో అవగాహన పెరగాలి...

ఎంతో అనుభవం కల్గిన డాక్టర్లు, నాణ్యమైన మందులు, అత్యుత్తమ సేవలందిస్తున్నా.... ప్రజలు ఇంకా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి, దోపిడికి గురవుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాల్లో అవసరమైతే దండోరా వేయించి, సర్కార్ దవాఖానాల సేవలనుపయోగించుకునేలా సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు చూడాలన్నారు. ఇందుకోసం నాలుగు సబ్‌సెంటర్లలో సేవలందుతుండగా.. ఇబ్రహీంపట్నంలో అత్యున్నత ప్రమాణాలతో ప్రభుత్వాస్పత్రిని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

పంచాయతీ సెక్రటరీలదే కీలక పాత్ర...

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్రగా పేర్కొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి... అన్నిశాఖల పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నివేదిక రూపొందించాలని చెప్పారు. ఉదయం వీలైనంత త్వరగా గ్రామాలకు చేరుకోవాలని సూచించారు. అక్రమ మట్టి వ్యాపారం, డబ్బు వసూళ్లు, ఇతర అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు అధికారయంత్రాంగం సహకరించాలని కోరారు. కింది స్థాయి అధికారులకు ఎలాంటి ఇబ్బందులున్నా, తన దృష్టికి తీసుకురావాలన్న ఎమ్మెల్యే... అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు.

# ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.....

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలి**

**ప్రతి రవాణా వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఏర్పాటు**

**7 రకాల సన్నరకం ధాన్యానికే క్వింటాకు రూ.500 అదనపు ప్రోత్సాహకం**

**మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**

**వర్షం నుంచి ధాన్యాన్ని రక్షించుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి**

**ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్-29: లోకల్ గైడ్ :** ఖరీఫ్ (వర్షాకాలం) 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావుతో కలిసి సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నాణ్యత, రవాణా, నిల్వ, మౌలిక వసతులు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతానికి భిన్నంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం కొనుగోలు కేంద్రాల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని గోదాములకు లేదా గుర్తించిన ఫంక్షన్ హాళ్లకు, రైస్ మిల్లుల్లోని ఖాళీ ప్రదేశాలకు ధాన్యాన్ని తరలించాల్సి ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ముందుగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు. బ్యాంకు గ్యారంటీలు చెల్లించి, గతంలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యం డెలివరీని పూర్తిచేసిన రైస్ మిల్లులకే భవిష్యత్తులో ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లర్ల పాత్ర లేకుండానే ముందుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నందున, ధాన్యం నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఒక రోజులో కొనుగోలు కేంద్రం నుంచి ఎన్ని బస్తాలను రవాణా చేయగలుగుతారో అంత పరిమాణంలోనే ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు. రైస్ మిల్లుల మాదిరిగానే ధాన్యం నిల్వ చేసే గోదాముల వద్ద కూడా వేయింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి, బరువు పరిశీలించిన అనంతరం ధాన్యాన్ని దించుకోవాలని తెలిపారు. ప్రతి లారీ, ట్రాక్టర్ తదితర ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక యాప్ ద్వారా అన్ని వాహనాల రవాణాను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.7 రకాల సన్నరకం ధాన్యానికే రూ.500 అదనపు ప్రోత్సాహకం :ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల ధాన్యాలను దీదీ 5204, =చీ= 15048, ఎమీ ూూచీూ, జీూ× ూ=× =ూవీ, ఖచీచీ 1638, ఔ+ూ 44, ఖచీచీ 7715 మాత్రమే సన్నరకంగా పరిగణించి, వాటికి క్వింటాకు అదనంగా రూ.500 ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు. ఈ ఏడు రకాల ధాన్యం నమూనాలను ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సూచించారు.గ్రేడ్-‘ూ’ ధాన్యానికి క్వింటాకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,441 ధర ఉండగా, గుర్తించిన ఏడు రకాల సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 ప్రోత్సాహకం కలిపి క్వింటాకు రూ.2,961 లభించనున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ధాన్యంలో తేమ శాతం, ఇతర వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓ లేదా ఒక వాలంటీర్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు కూడా సన్నరకం ధాన్యాన్ని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ బృందం సన్నరకం ధాన్యం రకాన్ని ధృవీకరించాలని తెలిపారు.

అక్టోబర్ 1 నుంచి 325 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు :

జిల్లాలో ఖరీఫ్ సీజన్ కోసం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 1, 2026 నుంచి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించి నట్లు తెలిపారు.

నవంబర్ 15 నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం ప్రారంభమయ్యే అవకాశం ఉందని, డిసెంబర్‌లో ధాన్యం రాక మరింత పెరుగుతుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జనవరి వరకు కొనుగోలు కేంద్రాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

సన్న, సాధారణ రకం ధాన్యానికి ప్రత్యేక ప్రదేశాలు :

ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నరకం, సాధారణ రకం ధాన్యానికి ప్రత్యేకంగా ప్రదేశాలను గుర్తించి స్పష్టమైన డిమార్కేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నవంబర్‌లో తుపాన్ల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజూ ధాన్యంపై టార్పాలిన్ కప్పడం తప్పనిసరిగా చేయాలని అన్నారు.

మౌలిక వసతులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించవద్దు :

ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ తదితర అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్న తర్వాతే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా లని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలోని 325 కొనుగోలు కేంద్రాలకు అవసరమైన పరికరాల లభ్యతను పరిశీలించి, కొరత ఉన్న పరికరాలను వెంటనే సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.

ధాన్యం నాణ్యతా ప్రమాణాలు :

ధాన్యం కొనుగోలు సమయంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మట్టి పెడ్డలు, రాళ్లు గరిష్టంగా 1 శాతం, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం 5 శాతం, పూర్తిగా తయారుకాని, ముడుచుకుపోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకాల మిశ్రమం 6 శాతం వరకు ఉండాలని, తేమ శాతం గరిష్టంగా 17 శాతం ఉండాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అంతకుముందు కొనుగోళ్లు, లోడింగ్, ఆన్ లోడింగ్ లపై రూపొందించిన సిపిఎస్ యాప్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డీసీఓ గంగాధర్, డిఎం సివిల్ సప్లయిస్ మల్లికార్జున్, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యంపై అప్రమత్తతే రక్షణ

### అల్ట్రాటెక్ సిబ్బందికి మెడికవర్ ఆధ్వర్యంలో హెల్త్‌టాక్



**పెద్దపల్లి , సెప్టెంబర్ 29:(లోకల్ గైడ్ ) :** వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో మంగళవారం హెల్త్‌టాక్ నిర్వహించారు. ఫ్యాక్టరీ అధికారులు, సిబ్బందికి గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, అధిక ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం వంటి కారణాలతో గుండె జబ్బుల ముప్పు పెరుగుతోందన్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆహార నియమాలు, వ్యాయామం, క్రమబద్ధమైన జీవనశైలి ఎంతో అవసరమని వివరించారు. ఉప్పు, కొవ్వు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తగ్గించి, కూరగాయలు, పండ్లు, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు బరువు, రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. గుండెకు సంబంధించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సీఎంవో డాక్టర్ రాము, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి యఫ్ -- ఉషు కుంగ్ పూ లో గోల్డ్ మెడల్ సాధించిన నహీద్ జహాన్...

### పట్టుదలతో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంశల వెల్లువ...



**లోకల్ గైడ్ న్యూస్ 29 కొందుర్గ్ :** మంగళవారం,హైదరాబాదులోని జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్ ,రెడ్ హిల్స్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఊసు కుంపు క్యాటగిరిలో జరిగిన పోటీలో నహీద్ జహాన్ విజయం సాధించి గోల్డ్ మెడల్ అందుకుంది, ఆమె కొందుర్గు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని , ఈ పోటీలోగెలుపొందిన విద్యార్థిని పాఠశాల హెడ్ మాస్టర్ గోపినాథ్ ,అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు ఇంకా మంచి ప్రతిభా కనబరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేష పటేల్, విద్యార్థినిఅభినందించారు..

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ఖమ్మ.

రక్తదానం -- ప్రాణదానం:

స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో డీఎంహెచ్ఓ డా. రామారావు పిలుపు




**ఖమ్మం, సెప్టెంబర్ 29,: లోకల్ గైడ్ :** ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు మరియు తలసేమియా వంటి వ్యాధులతో పోరాడుతున్న రోగులకు రక్తం ఎంతో అవసరమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. రామారావు పిలుపునిచ్చారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం అక్టోబర్ 1 సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ (గ్రా సెంటర్), అలాగే ప్రభుత్వ ఎస్సార్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను డా. రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం -- ప్రాణదానం: రక్తానికి ప్రత్యామ్నాయం మరొకటి లేదని, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. అపోహలు వీడండి: 18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 45 కేజీల కంటే ఎక్కువ బరువు ఉన్న ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు ఎవరైనా ప్రతి 3-4 నెలలకోసారి నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప ఎలాంటి బలహీనత రాదని స్పష్టం చేశారు. యువతదే కీలక పాత్ర: సమాజంలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి రక్తదాన ఆవశ్యకతపై ప్రతిజ్ఞ (గ్రాశ్రీవసస్త్రవ) చేయించారు. శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పలువురు విద్యార్థులను, యువకులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేంద్ర, అడిషనల్ డీఎంహెచ్ఓ డా. ఎల్. ప్రవీణ, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. శంకర్, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ ప్రతినిధి నాగయ్య, కళాశాలల అధ్యాపక బృందం, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర సీఎం కిట్ లో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ




**మధిర , సెప్టెంబర్,29: లోకల్ గైడ్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ప్రిన్సిపల్ . శంకర్ ఆధ్వర్యంలో సీఎం కిట్‌లో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ, ఈ కార్యక్రమం 2వ వార్డ్ కౌన్సిలర్ బి.రమణ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ .శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం, సమానత్వం మరియు విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం కిట్‌లో భాగంగా అందించిన యూనిఫామ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ బితౌరియాలి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిట్టిబాబు



**ఖమ్మం: లోకల్ గైడ్ :** ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.చిట్టిబాబు మంగళవారం బాధ్యతలుస్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## శ్రీనగర్ వేదికగా థాంగ్-టా సమరం

ఐపీఎస్ విద్యార్థుల సత్తా







**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్) :** జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో నలుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో బరిలోకి దిగారు. ఏ. అద్వైత్ 56 కేజీల విభాగంలో, ఎం. సంప్రీత్ 46 కేజీల విభాగంలో, కె. మైత్రి వరుణ్ 52 కేజీల విభాగంలో, టి. ధనుష్‌కుమార్ 56 కేజీల విభాగంలో పోటీల్లో పాల్గొంటున్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ తరఫున తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సత్తా చాటుతున్నారు.విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొంటూ. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# అన్నదాత బాగుంటేనే సమాజ మనుగడ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

సాగు విస్తీర్ణం పడిపోవడంపై శాసనసభ్యుడి ఆందోళన

రైతుల సంక్షేమానికే సహకార సంఘాల లాభాలు కేటాయించాలి

గోదాములు, కోల్డ్ స్టోరేజీల కోసం స్థలాలు ఇప్పిస్తానని హామీ

తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం




**ఇబ్రహీంపట్నం/తుర్కయంజాల్ సెప్టెంబర్ 29 ( లోకల్ గైడ్ ) :** దేశానికి వెన్నెముకైన రైతు లేకపోతే యావత్ సమాజ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. రోజురోజుకూ సాగు విస్తీర్ణం తగ్గిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్న ఆయన, ప్రస్తుత ప్రభుత్వం రైతు సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 55వ సర్వసభ్య సమావేశం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా, ఎమ్మెల్యే మల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రగతి నివేదికను, లాభాల వివరాలను పరిశీలించిన ఆయన పాలకవర్గ పనితీరును ప్రశంసించారు. అనంతరం లబ్ధిదారులైన రైతులకు వ్యవసాయ పనిముట్లు, చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తుర్కయంజాల్ సహకార బ్యాంకు రైతుల సేవలో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. బ్యాంకు సాధించే లాభాలను నేరుగా కర్షకుల ప్రయోజనాల కోసమే వినియోగించాలని దిశానిర్దేశం చేశారు. సహకార సంఘం విజ్ఞప్తి మేరకు గోదాములు, శీతల గిడ్డంగులు (కోల్డ్ స్టోరేజీలు) నిర్మించుకునేందుకు అవసరమైన ప్రభుత్వ భూములను ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించేలా నాణ్యమైన ఆయిల్ తయారీ కోసం నూనెగింజల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని పాలకవర్గానికి సూచించారు. దేశంలోనే అతిపెద్దదైన సమీకృత మార్కెట్ కోహెడలో శరవేగంగా రూపుదిద్దుకుంటోందని, ఇది అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..

-అక్రమ మైనింగ్‌పై కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు?




**పెద్దపల్లి , సెప్టెంబర్ 29: (లోకల్ గైడ్ ) :** జిల్లాలో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ మైనింగ్‌పై పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని శాంతానగర్ రెండో వార్డుకు చెందిన అంధుడు సానికొమ్ము రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాలకు సంబంధించిన ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాంరెడ్డి మాట్లాడుతూ.. "అక్రమ మైనింగ్‌పై ఎన్నిసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలి? ఫిర్యాదులు చేస్తూ ఆధారాలు అందిస్తున్నా చర్యలు ఎందుకు కనిపించడం లేదు? ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుంటే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు. అక్రమంగా మట్టి, ఖనిజ తవ్వకాలు జరిగిన ప్రాంతాలను అధికారులకు ఆధారాలతో సహా చూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, తవ్వకాలు జరిగిన ప్రాంతాల్లో కొలతలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి, ఖనిజాలను తవ్వారు.. ఎంత మేరకు ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లింది.. అనే అంశాలపై సమగ్రంగా లెక్కలు తేల్చాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగినట్లు విచారణలో తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. "ప్రజలు ఫిర్యాదు చేయడం, ఆధారాలు అందించడం వరకేనని? వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులది కాదా?" అని రాంరెడ్డి నిలదీశారు. రాజకీయ నాయకులు, వారి పీఏల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని కోరారు. "ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతోందని ఫిర్యాదులు వస్తున్నప్పుడు అధికారులు మౌనం వహించడం సరికాదు. అక్రమ మైనింగ్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ప్రజల తరఫున ఈ అంశాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తాం" అని రాంరెడ్డి స్పష్టం చేశారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి...

అదనపు కలెక్టర్ శ్రీజ

పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్స్‌ను పూర్తి చేయాలి

ఆసుపత్రుల్లో పార్కింగ్, ఇతర ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

లోపాలున్న డయాగ్నస్టిక్ కేంద్రాలపై చట్టప్రకారం చర్యలు



ఖమ్మం, సెప్టెంబర్-29 : లోకల్ గైడ్ : క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం--2010ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వైద్య సేవలందించే సంస్థలు నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్--2010 క్రింద జిల్లా స్థాయి అప్రోప్రియట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య




ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలు, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, తనిఖీలు, ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాల స్థితిగతులపై కమిటీ సమీక్షించింది.

పెండింగ్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ పూర్తి చేయాలి :

జిల్లాలో పర్మినెంట్ రిజిస్ట్రేషన్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వచ్చే నెలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియలో నిబంధనలు, కనీస ప్రమాణాలు, అవసరమైన అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

పార్కింగ్ విషయంలో ఆసుపత్రుల వర్గీకరణ :

ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ సౌకర్యాన్ని పరిశీలించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో పార్కింగ్ సదుపాయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అదే సమయంలో 10 పడకల లోపు ఉన్న నర్సింగ్ హోమ్‌ల విషయంలో పార్కింగ్ అంశాన్ని అనవసరంగా ప్రతిబంధకంగా మార్చకుండా, నిబంధనలకు అనుగుణంగా వాటిని వర్గీకరించి, అర్హత ఉన్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.

లోపాలున్న దయాగ్నస్టిక్ కేంద్రాలపై కఠిన చర్యలు :

జిల్లాలో ఇప్పటికే 16 దయాగ్నస్టిక్ కేంద్రాలను తనిఖీ చేయగా, పలు లోపాలు గుర్తించినట్లు అధికారులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసి, గుర్తించిన లోపాలను నిర్దేశిత గడువులోగా సరిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. లోపాలను సరిదిద్దని సంస్థలకు రిజిస్ట్రేషన్ ఇవ్వకూడదని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం సంస్థలను సీజ్ చేసి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమీక్ష :

2026 జూలై 27 నుంచి ఇప్పటి వరకు ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 29 దరఖాస్తులు అందగా, 20 ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు, 9 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు సమావేశంలో తెలిపారు. పర్మినెంట్/రెన్యువల్ పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 52 దరఖాస్తులు అందగా, 16 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు, 24 దరఖాస్తులను ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపినట్లు వివరించారు. ట్రాఫిక్ అంశం కారణంగా 3 దరఖాస్తులకు సిఫార్సు చేయలేదని అధికారులు తెలిపారు.

నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు :

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్, మౌలిక సదుపాయాలు, సిబ్బంది, పరికరాలు, రికార్డుల నిర్వహణ తదితర కనీస ప్రమాణాలను పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలకు ముందుగా నోటీసులు జారీ చేసి, నిర్దేశిత గడువులోగా లోపాలను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలును మరింత పటిష్ఠం చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. నరేందర్, కమిటీ సభ్యులు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డికవర్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక "వాల్వ్ క్లినిక్" ప్రారంభం

**గండిపేట్, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్):** వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సమగ్ర, అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు మంగళవారం మెడికవర్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రత్యేక "వాల్వ్ క్లినిక్"ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ హాజరై క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని అన్నారు. ప్రస్తుతం గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన సమయంలో చికిత్స అందించేందుకు ప్రత్యేక వాల్వ్ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ క్లినిక్‌లో




కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లు, ఇతర వైద్య నిపుణులు సమన్వయంతో ప్రతి రోగి అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ. శరత్ రెడ్డి మాట్లాడుతూ, వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రారంభించిన ఈ వాల్వ్ క్లినిక్ గుండె వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గుండె వాల్వ్ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. సరైన సమయంలో వ్యాధిని నిర్ధారించి చికిత్స అందించడం ద్వారా రోగులు సాధారణ జీవితం కొనసాగించవచ్చని అన్నారు. వాల్వ్ క్లినిక్‌లో అత్యాధునిక నిర్ధారణ, వైద్య, శస్త్రచికిత్స సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ శరత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకృష్ణ శ్రీకాకుళపు (కార్డియాలజిస్ట్), డాక్టర్ వివేక్ బాబు బొజ్జవార్ (కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్), డాక్టర్ శ్రీవాస్తవ్ (రీజినల్ మెడికల్ సూపరింటెండెంట్), డాక్టర్ స్వరూప్ (సెంటర్ హెడ్), డాక్టర్ కిషోర్ (మెడికల్ సూపరింటెండెంట్) తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక


# బదిరులకు అండగా ఉంటా....!

## అర్బన్ ఎమ్మెల్యే వెల్లడి







**నిజామాబాదు జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 29: :** నిజామాబాదు జిల్లాలోని బదిరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా వెల్లడించారు . జిల్లా డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ బదిరుల్లో ఎంతో మేధాశక్తి, ప్రతిభ దాగి ఉంటుందని అన్నారు. సాధారణ వ్యక్తులతో సమానంగా పోటీ ప్రపంచంలో ముందుకు సాగుతున్న బదిరులను అభినందించారు. బదిరులుగా ఉంటూనే ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం అభినందనీయమన్నారు. శారీరక లోపాలను పట్టించుకోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తమ పనిని తాము సమర్థవంతంగా చేసుకుంటూ కృషి చేస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలోని బదిరుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యమ్మకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలి

## అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్



**లోకల్ గైడ్,తాండూరు :** పట్టణం మాణిక్య నగర్ కు చెందిన బుడగ జంగం భాగ్యమ్మకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తాండూరు ఆర్డీవో కార్యాలయం ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ భర్త చనిపోయి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా ఆమెకు పింఛన్ మంజూరు చేయడం లేదని విమర్శించారు. సంబంధంలేని కారణాలు చూపిస్తూ 14వ వార్డు అభివృద్ధి అధికారి పింఛన్ నిలిపివేస్తున్నట్లు ఆరోపించారు. దళితులంటే అధికారులకు ఎందుకు ఇంత చిన్నచూపు అని ప్రశ్నించారు. 62 సంవత్సరాల వృద్ధురాలిని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆమెకు వెంటనే పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని, లేనిపక్షంలో అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ నాయకులు మోడెమ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న100పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ,ఇతర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100పడకలతో ఆసుపత్రి ఏర్పాటు చేసిందని,నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం చేసి,ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులు,వంటశాల,తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ క్రమంలో పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని,విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం కల్పించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యా బోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి గోదావరి పుష్కరాలు 2027లో భాగంగా గోదావరి పుష్కర ఘాట్ ఏర్పాటు,రహదారుల మరమ్మత్తు,వాహనాల నిలుపుదల,సౌకర్యాల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో రైతులతో మాట్లాడుతు గోదావరి పుష్కర పనుల నిర్వహణలో రైతులు సహకరించాలని కోరారు.ఖ

# నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్






**ఖమ్మం : లోకల్ గైడ్:** నారాయణ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి "స్టూడెంట్ లెట్ కాన్ఫరెన్స్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . విద్యార్థుల ప్రతిభ , అభ్యసన పురోగతి, భవిష్యత్ లక్ష్యాలను తల్లిదండ్రులతో పంచుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ శ్రీమతి రామాదేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో నేరుగా వీడియో కాల్‌లో మాట్లాడి , విద్యార్థుల అభ్యసన విధానం , పురోగతి , లక్ష్యాల గురించి తెలుసుకున్నారు . విద్యార్థులను ప్రోత్సహిస్తూ , తల్లిదండ్రులు వారి అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండాలని సూచించారు . అలాగే జి.ఎం గోపాల్ రెడ్డి , ఏ.జి.ఎం రాంకీ , ఆర్ఏహెడ్ సంగీత , ఆర్.ఐ. క్రాంతి , ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు . విద్యార్థులు తమ అభ్యసన అనుభవాలు , ప్రతిభ , పురోగతి మరియు భవిష్యత్ లక్ష్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు . కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించారు . కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు .

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

## చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి:

## అంకురీ నర్సింహ, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు






ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని గారి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఈడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మరియు ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అంకురీ నర్సింహ గారు మాట్లాడుతూ గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపులో జాప్యం చేయడంతో పాటు, కేటాయించిన నిధులను సైతం పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. బడ్జెట్ లో 40 కోట్లు రూపాయలు ప్రకటించి రాష్ట్రంలో కాని జిల్లాలో కానీ నాలుగు రూపాయలు ఖర్చు చేయలేదని జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్



రెడ్డి గారు ఎస్సీల అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతకు స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం, జీవనోపాధి కల్పించే పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, దళితులకు అందాల్సిన ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాలను వారికి చేరేలా చేయడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి అర్హులైన దళితులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల దళిత డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. దళితులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు, ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని వారం రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలని లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరపు లింగస్వామి మాస శ్రీనివాస్ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉబ్బపల్లి నంద, చిత్రం ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు మేదరి సైదులు, జిల్లా కోశాదికారి అదిమల్ల దేవేందర్ జిల్లా నాయకులు చింతపల్లి వెంకన్న, ఎస్సీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నర్సింహ, నల్లగొండ లింగయ్య, ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నార ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి.

ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరీ .నరసింహ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఈడి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య , ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అంకురీ నర్సింహ మాట్లాడుతూ గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపులో జాప్యం చేయడంతో పాటు, కేటాయించిన నిధులను సైతం పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. బడ్జెట్ లో 40 కోట్లు రూపాయలు ప్రకటించి రాష్ట్రంలో కాని జిల్లాలో కానీ నాలుగు రూపాయలు ఖర్చు చేయలేదని జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎస్సీల అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతకు స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం, జీవనోపాధి కల్పించే పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, దళితులకు అందాల్సిన ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాలను వారికి చేరేలా చేయడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి అర్హులైన దళితులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల దళిత డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. దళితులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు, ఎస్సీల హక్కులు, ఆర్థిక సాధికారత కోసం బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని వారం రోజుల్లో కార్యాచరణ ప్రకటించాలని లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరపు లింగస్వామి మాస శ్రీనివాస్ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉబ్బపల్లి నంద, చిత్రం ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు మేదరి సైదులు, జిల్లా కోశాదికారి అదిమల్ల దేవేందర్ జిల్లా నాయకులు చింతపల్లి వెంకన్న, ఎస్సీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నర్సింహ, నల్లగొండ లింగయ్య, ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం , లోకల్ గైడ్:** నగరంలో మంగళవారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అందులో ముందుగా ఖమ్మం కార్పొరేషన్‌లోని నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నున్నా మాధవరావు మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అక్కడ నుండి చర్చ్ కాంపౌండ్‌లో ఉన్న మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిలి రవికుమార్ నివాసానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి తండ్రి దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నేతాజీ నగర్ రోడ్ నంబర్ 4లో ఆర్టీసీ కండక్టర్ సామినేని లక్ష్మీనారాయణ మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు ఉదయ్ కిరణ్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. తదుపరి కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెల్లంపల్లి కిషన్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన కుమారుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అక్కడ నుండి బైపాస్ రోడ్, జర్నలిస్ట్ కాలనీ వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్ట్ వడ్డే రామారావు తండ్రి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు వడ్డే నాగయ్య ఇటీవల మృతిచెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ తర్వాత డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఇంజం భద్రమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఆమె కుమారుడు ధర్మరాజు గృహానికి వెళ్లి నామ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, తాత ప్రసాద్, చల్లగుండ్ల రఘు, హనుమంత రావు, కట్టా వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, పొదిల రాజేష్, జీవీవీఎల్ నరసింహరావు, దొడ్డా రామారావు, తిరుమలశెట్టి జయ ప్రకాష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, మహేష్, సరిపూడి వెంకటేశ్వర్లు, అప్పారావు, లగడపాటి నవీన్, హరికృష్ణ, నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు: డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్




**సిద్దిపేట, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ సూపర్వైజర్లను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లతో ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు, క్షయ వ్యాధి తదితర కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. వర్షాల కారణంగా నీటి నిల్వలు పెరిగి దోమల వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ప్రతిరోజూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అన్ని శాఖల సహకారంతో డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే ప్రజలను సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని, మలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా 12 వారాల్లోపు గర్భిణులను తప్పనిసరిగా నమోదు చేసి, అవసరమైన అన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. హైరిస్క్ గర్భిణులను ప్రత్యేకంగా గుర్తించి ఆసుపత్రుల్లోనే ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రలను సకాలంలో అందించాలని, గృహ సందర్శనల్లో బాలింతలు, శిశువుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి శిశువుకు నిర్ణీత వయస్సులో అన్ని టీకాలు అందేలా చూడాలని, టీకాల వివరాలను యూ-విన్ పోర్టల్‌లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. 14 ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరినీ ఎన్‌సీడీ క్లినిక్ల ద్వారా పరీక్షించి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ లక్షణాలను గుర్తించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి అవసరమైన మందులు ప్రతినెలా అందేలా చూడడంతో పాటు, క్రమం తప్పకుండా ఫాలోఅప్ నిర్వహించాలని ఆదేశించారు. తమ పరిధిలోని సిబ్బంది పనితీరును సూపర్వైజర్లు నిరంతరం సమీక్షించాలని, తక్కువ ప్రగతి ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎంహెచ్ఓ సూచించారు. ఎనీఎంఎ, ఎంఎసీ, టీబీ, ఐ-హెచ్‌ఐపీ పోర్టల్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతో పాటు, నివేదికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో జిల్లా కార్యాలయానికి అందజేయాలని, సమయపాలనతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ నిర్మల, డాక్టర్ మీనా కుమారి, ఎపిడెమియాలజిస్ట్ సోఫాన్ రాథోడ్, అనిల్ కుమార్, డిప్యూటీ ఎస్ఓ శ్రావణి, ఏఎస్ఓ రమాదేవి, హెచ్ఈఓ శ్రీనివాస్, సీసీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# 76 జీఓ పట్టాల సమస్యను పరిష్కరించాలి...

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సింగరేణి కార్మికులు,రిటైర్డ్ కార్మికులు ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న క్వార్టర్స్‌ను వారికి సొంతం చేసేలా చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కోరారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం అధ్యక్షతన కోల్‌బెల్ట్ ఏరియా ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో సింగరేణి కార్మికుల సమస్యలపై సుమారు 4గంటల పాటు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గంలోని సింగరేణి 76జీఓ పట్టాల సమస్యతో పాటు,స్టేషన్ రోడ్ కాలనీ తదితర ప్రాంతాల్లో సింగరేణి కార్మికులు,రిటైర్డ్ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్స్ సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సంవత్సరాల తరబడి సింగరేణి సంస్థకు సేవలందించిన కార్మికులు,రిటైర్డ్ కార్మికులకు వారు నివసిస్తున్న క్వార్టర్స్‌పై హక్కు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించి,ఆయా ప్రాంతాల్లోని క్వార్టర్స్ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి,అర్హులైన కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్,సింగరేణి సీఎండీ,డైరెక్టర్ పా,మందమర్రి జీఎం రాధాకృష్ణ,కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన పలువురు జిఎంలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## కొత్త తరానికి అనుగుణంగా మెక్‌డొవెల్స్ నెం.1 పునరావిష్కరణ

మెరుగైన బ్లెండ్, అదనపు స్కాచ్‌తో సరికొత్త రూపం




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి )** : దయాజియో ఇండియా సంస్థకు చెందిన మెక్‌డొవెల్స్ నెం.1 విస్కీని కొత్త తరం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పునరావిష్కరించినట్లు సంస్థ వెల్లడించింది. 125 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన బ్రాండ్‌లో భాగంగా ఈ మార్పును చేపట్టినట్లు తెలిపింది. కొత్త రూపంలో మెరుగైన బ్లెండ్, అదనపు స్కాచ్‌తో పాటు సరికొత్త ప్రీమియం గుర్తింపును తీసుకొచ్చినట్లు పేర్కొంది.పునరావిష్కరించిన ఉత్పత్తిలో ఎంపిక చేసిన దిగుమతి స్కాచ్, భారతీయ మాల్ట్‌లు, ప్రీమియం గ్రెయిన్ స్పిరిట్‌లను మిళితం చేసినట్లు సంస్థ తెలిపింది. ఎంపిక చేసిన ఓక్, అమెరికన్ బ్యారెల్స్‌లో పక్వానికి వచ్చిన స్పిరిట్‌లను భారతదేశం, స్కాట్లాండ్‌లలో బ్లెండ్ చేసినట్లు పేర్కొంది. 100కు పైగా నాణ్యతా తనిఖీల అనంతరం ఉత్పత్తిని సిద్ధం చేసినట్లు వెల్లడించింది.కొత్త బ్లెండ్‌లో వెనీలా, మాల్ట్, వుడీ నోట్స్‌తో పాటు స్వల్ప తీపి మసాలా ఛాయలు ఉంటాయని సంస్థ వివరించింది. అదే సమయంలో మెక్‌డొవెల్స్ నెం.1కు ఉన్న సాంప్రదాయ స్కాచ్ లక్షణాలను కొనసాగిస్తూ ఆధునిక వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా మార్పులు చేసినట్లు తెలిపింది.ఉత్పత్తిలో మార్పులతో పాటు బాటిల్, ప్యాకేజింగ్, దృశ్య గుర్తింపును కూడా పునఃరూపకల్పన చేసినట్లు దయాజియో ఇండియా పేర్కొంది. కొత్త రూపం ద్వారా బ్రాండ్‌కు మరింత ఆధునిక, ప్రీమియం గుర్తింపును తీసుకురావడమే లక్ష్యమని తెలిపింది. మెక్‌డొవెల్స్ నెం.1కు ఏడాదికి 30 మిలియన్లకు పైగా కేసుల విక్రయాలు ఉన్నాయని సంస్థ వెల్లడించింది.ఈ సందర్భంగా దయాజియో ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రుచిరా జైట్లీ మాట్లాడుతూ, వినియోగదారుల దృష్టిలో విస్కీ విలువ ప్రస్తుతం ధరకు మాత్రమే పరిమితం కాకుండా నాణ్యత, నైపుణ్యం, అనుభవంతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. 11 మార్కెట్లలో 10,000 మందికి పైగా వినియోగదారుల నుంచి సేకరించిన అంతర్దృష్టుల ఆధారంగా బ్రాండ్‌ను కొత్త తరానికి అనుగుణంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కమిషన్ విశేష కృషి: చైర్మన్ బక్కి వెంకటయ్య

**సిద్దిపేట, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్):** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల హక్కుల సంరక్షణకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ విశేష కృషి చేసిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం సిద్దిపేట ఐడీఓసీ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్‌లతో కలిసి ల్యాండ్ అట్రాసిటీస్, రోస్టర్ పాయింట్ల అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అక్టోబర్ 4వ తేదీతో తమ కమిషన్ పదవీకాలం పూర్తవుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చట్టానికి లోబడి రాష్ట్రవ్యాప్తంగా దళితులు, గిరిజనుల హక్కుల పరిరక్షణకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేశామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా అవసరమైన సందర్భాల్లో అధికారులతో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం పనిచేయడమే తన లక్ష్యమని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలు, ముఖ్యంగా దళితులు, గిరిజనుల పట్ల అధికారులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి ఎస్సీ, ఎస్టీలకు చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, స్థానిక ఎస్సైలు, డీవీఎంసీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల నిధులను వారి అభ్యున్నతికి మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లిస్తే






కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు అందిన వెంటనే కాలయాపన లేకుండా కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌కు సంబంధించిన రాష్ట్రవ్యాప్తంగా రూ.102 కోట్ల బకాయిలను అక్టోబర్‌లో విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు తదితర సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు.సిద్దిపేట అర్బన్ మండలం ఇమాంబాద్‌లో వినాయక చవితి సందర్భంగా భోజనాల వడ్డింపులో జరిగిన వివక్షత ఆరోపణలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తామని చైర్మన్ తెలిపారు. జిల్లాకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ బక్కి వెంకటయ్య తన వ్యక్తిత్వంతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవికి వన్నెతెచ్చారని అన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదలైన వెంటనే అట్రాసిటీ కేసుల బాధితులకు నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు.సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సీరియస్‌గా తీసుకుని 60 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెల డివిజన్ల వారీగా కేసులపై సమీక్ష నిర్వహిస్తూ బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు.కమిషన్ పదవీకాలం అక్టోబర్ 4తో ముగియనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో జిల్లా అధికారులు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్‌లను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాజా గంగారాం, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ విజయ్ భార్గవ్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆర్డీఓలు, ఏసీపీలు, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించాలి

కలెక్టర్‌కు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ వినతి..



**సిద్దిపేట, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్)** : జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు కోరారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌ను టీజేఏ ప్రతినిధులు కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా తగిన స్థాయిలో చొరవ చూపలేదనే భావన జర్నలిస్టుల్లో ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని టీజేఏ తరఫున విజ్ఞప్తి చేశారు. యూనియన్ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల కోసం, వారి ఇళ్ల స్థలాలు, ఇళ్ల సాధన కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ స్పందిస్తూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. సత్యనారాయణ, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వంగ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. లింగమూర్తి, కోశాధికారి ,సిహెచ్. మహేందర్, ఈసీ సభ్యులు లింగాల బాబు, యూనియన్ సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)** : జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో మందమర్రి తహసిల్దార్,మున్సిపల్ కమిషనర్,సిబ్బందితో కలిసి ఎఈఆర్ఓలు,బిఎల్ఓలు,బిఎల్ఓ సూపర్‌వైజర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్,అనామోలీస్ సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసామని,నోటీసులు జారీ అయిన ఓటర్లు సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించి వారి ఓటు హక్కును ధ్రువీకరించుకోవాలని తెలిపారు.ఓటర్లు సమర్పించిన ధ్రువపత్రాల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరుగుతుందని,ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి దశను నిబంధనల ప్రకారం,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా ఎఈఆర్ఓలు,బిఎల్ఓలు,బిఎల్ఓ సూపర్‌వైజర్లు సమన్వయంతో పని చేయాలని,పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

## విద్యార్థుల్లో కథా రచనపై ఆసక్తి పెంపొందించాలి

-రాఘవాపూర్‌లో సృజనాత్మక కథా రచన కార్యశాల



**పెద్దపల్లి , సెప్టెంబర్ 29: (లోకల్ గైడ్ )** : విద్యార్థులు చిన్ననాటి నుంచే కథా రచనపై ఆసక్తిని పెంపొందించుకోవాలని ప్రముఖ కవి, రచయిత కూకట్ల తిరుపతి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు, శాంతా-వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కథా రచనపై సృజనాత్మక కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కథా రచనలోని మెలకువలను కూకట్ల తిరుపతి విద్యార్థులకు వివరించారు. జీవితంలో చోటుచేసుకునే సంఘటనలు, సన్నివేశాల నుంచే కథలు పుడతాయని తెలిపారు. కథ రాయడంలో వస్తువు ఎంపిక, కథ ప్రారంభం, ఎత్తుగడ, పాత్రల సంభాషణలు, భాష, ముగింపు వంటి అంశాలు కీలకమని వివరించారు. విద్యార్థులు పాఠశాల గ్రంథాలయంలోని బాల సాహిత్యాన్ని ప్రతిరోజూ చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. సమాజంలోని విభిన్న వర్గాల జీవన అనుభవాలను అక్షరీకరించేలా విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యశాలలో సృజనాత్మక రచనకు సంబంధించిన 'రచనా కళ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల సముదాయ సమావేశానికి హాజరైన పెద్దపల్లి, ఓదెల, శ్రీరాంపూర్ మండలాల తెలుగు భాషా ఉపాధ్యాయులకు పుస్తక ప్రతులను అందజేశారు. కార్యశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వాలుక హనుమంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కూకట్ల తిరుపతి సమన్వయకర్తగా వ్యవహరించారు. గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు గడమల్ల దశరథం, చాట్ల ఆగయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు సట్టు కనకయ్య, జీగురు రవీందర్, ఉపాధ్యాయులు మంజుల, డా. రంగు రాజపాపయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధికి ఘన స్వాగతం



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 29 లోకల్ గైడ్ :** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ) ప్రత్యేక ప్రతినిధి శ్రీ దేవేంద్ర కుమార్ నిమ్ మంగళవారం కామారెడ్డి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శ్రీ దేవేంద్ర కుమార్ నిమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యం: కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29** : వాటర్ ప్లాంట్ యజమానులు నీటి వృధాను అరికట్టేలా చర్యలు చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో నీటి వినియోగంపై మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన భూగర్భ జలాల అక్రమ తవ్వకం, నీటి వృధాను అరికట్టడం, ప్లాంట్ల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు విపరీతంగా అడుగంటుతున్న నేపథ్యంలో ప్లాంట్ల నిర్వహణదారులు తక్షణమే అప్రమత్తం కావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బోర్వెల్స్ చుట్టూ విధిగా రీచార్జ్ స్ట్రక్చర్స్ లేదా కమ్యూనిటీ సోక్‌పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా వృధా అయ్యే నీటిని తిరిగి భూగర్భంలోకి మళ్లించడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. ప్లాంట్లు నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో నీటి నమూనా (సాంపిల్స్) పరీక్షలు విధిగా జరిపించుకోవాలని ఆదేశించారు. అలాగే ట్రేడ్ లైసెన్సులు, మున్సిపల్ అనుమతులు లేని వారు వెంటనే వాటిని రెన్యువల్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా నూతన వాటర్ ప్లాంట్లను పట్టణం బయట మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి సంరక్షణకు జల సంచాయ్ జన్ బాగీధారి, జలసిరి వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని, నీటి వృధాను అరికట్టడంలో వ్యాపార యజమానులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్దెకు తీసుకున్న కార్లు తాకట్టు .. మసీద్‌బండలో యజమానుల ఆందోళన.

**స్విఫ్ట్, బలెనో, ఎర్టిగా కార్లను తీసుకెళ్లినట్లు ఆరోపణలు.**

**నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో తాకట్టు పెట్టినట్లు అనుమానాలు.**

**వాహనాల ఆచూకీ తేల్చాలని యజమానుల డిమాండ్.**





**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 :** – అద్దెకు తీసుకున్న కారు తిరిగి వస్తుందని ఎదురుచూస్తే, అది మరోచోట తాకట్టులో ఉందన్న సమాచారం అందుతోంది. మసీద్‌బండ ప్రాంతం నుంచి అద్దెకు తీసుకెళ్లిన స్విఫ్ట్, బలెనో, ఎర్టిగా కార్ల విషయంలో ఇలాంటి ఆరోపణలు వినిపిస్తుండటంతో వాహన యజమానులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది యువకులు కార్లను అద్దెకు తీసుకుని, యజమానులకు తెలియకుండా ఇతరుల వద్ద తాకట్టు పెట్టి నగదు పొందుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని వాహనాలను నిజామాబాద్, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. అయితే ఏ కారు ఎక్కడ ఉంది, ఎవరి వద్ద తాకట్టులో ఉంది అన్న విషయాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. కారు తిరిగి ఇవ్వాల్సిన సమయానికి అద్దెకు తీసుకెళ్లిన వారు అందుబాటులో లేకపోవడం, ఫోన్లు స్విచ్ఛాఫ్ కావడం తమ ఆందోళనను పెంచుతోందని యజమానులు అంటున్నారు. వాహనాల ఆచూకీని గుర్తించడంతో పాటు, అద్దె ఒప్పందాలు, నగదు లావాదేవీలు, కార్లను స్వీకరించిన వారి పాత్రను పోలీసులు పరిశీలించాలని కోరుతున్నారు. ఆరోపణల్లో నిజమెంతన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## 10 నెలల పసికందుకు అరుదైన ఆపరేషన్

– విజయవంతంగా నిర్వహించిన సోమాజిగూడ యశోద ఆస్పత్రి వైద్యులు

– మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన వైద్య బృందం




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)** : వారసత్వంగా వచ్చే 'అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా' అనే అరుదైన ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న 10 నెలల వయ సున్న బాబుకు యశోద ఆస్పత్రి వైద్యులు అత్యాధునిక 'హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్' మార్పిడి చేసి కొత్త జీవితాన్ని అందించారు. సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ వివరాలను వెల్లడించారు. ఏపీలోని కర్నూలు జిల్లా నందవరం గ్రామానికి చెందిన ముళ్ల ఖాజా, రేష్మల చిన్నారి ఎం.ఖాదర్ అర్మాన్ (10 నెలలు) ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు. గతేడాది డిసెం బర్ 26 సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తీసుకొ చ్చారు. సమగ్ర క్లినికల్ పరీక్షల అనంతరం అమె గాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా ఉన్నట్లు చికిత్స పూర్తిచేసుకున్న చిన్నారితో వైద్య బృందం నిర్ధారణ అయింది. ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపె నియా,రక్తస్రావం,ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మతగా గుర్తించాం.తండ్రి మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వహించాం.బాబు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని నిర్ధారించు కున్న తరువాత డిశ్చార్జ్ చేశామని ఆయన వివరించారు.

## గుండెపోటుతో మార్కెట్ డైరెక్టర్ మృతి...

కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..



**ఆదిలాబాద్ ఉట్నూర్, సెప్టెంబర్ 29 ( లోకల్ గైడ్) :** ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిడం జంగు(52) గుండెపోటుతో వైద్యం పొందుతూ మృతి చెందారు. ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగరం గ్రామానికి చెందిన సిడం జంగు కాంగ్రెస్ కార్యకర్తల నుండి నాయకుడుగా ఎదుగుతున్న సమయంలో సోమవారం గుండెపోటు వచ్చింది. వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్ కు తీసుకువెళ్లారు.ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాదులోని నిమ్స్ కు తరలించారు. నిమ్స్ లో వైద్యం పొందుతూ.. మంగళవారం ఒంటిగంట సమయంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సిడం జంగు గుండెపోటుతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా మారింది. కాంగ్రెస్ పార్టీలో గత రెండు దశాబ్దాలుగా కార్యకర్తగా పనిచేస్తూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తన వంతు కృషి చేశారు. సిడం జంగు కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గుర్తించి ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం చేయించారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముకాడే ఉత్తం, కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## అర్హులందరికీ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు అందాలి

క్షేత్రస్థాయిలో పథకాల అమలును పరిశీలించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29** : ఆహార భద్రత చట్టం--2013 అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా గుడిహత్నూర్, సీతాగొంది, పొన్నారి, కోడద్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుడిహత్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన చైర్మన్ చిన్నారులు, విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం, ఇతర సేవలపై వివరాలు తెలుసుకున్నారు. సీతాగొంది అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. పొన్నారి, కోడద్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేసి సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించారు. స్థానిక సర్పంచ్‌లు, ప్రజలతో మాట్లాడి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం--2013 ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చూడటమే కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రేషన్ సరుకులు, అంగన్‌వాడీ పౌష్టికాహారం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఆహార భద్రత పథకాల అమలులో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు లేదా లోపాలు ఉంటే ఫుడ్ కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. బుధవారం ఉదయం నిర్వహించే సమీక్ష సమావేశానికి ప్రజలు నేరుగా హాజరై తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు.పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని ఫుడ్ కమిషన్ చైర్మన్ సందర్శించారు. ముఖ్యంగా చిన్నారుల వార్డును పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను సూచించారు. ఈ పర్యటనలో డీఎస్ఓ నందిని, డీఎం సుధారాణి, డీఆర్‌డీఓ పీడీ రవీందర్ రాథోడ్, డీఈఓ మాధవి, డీడబ్ల్యూఓ మిల్కాతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుంది...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** అండర్-14,అండర్-17 ఖోఖో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు లంబాడి తండా గ్రామ సర్పంచ్ సాగర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్ల గురజాల సర్పంచ్ వంగ రమణ గౌడ్ హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోను రాణించాలని ఆకాంక్షించారు.ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఉన్నారని,వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు.గెలుపు ఒక్కటే లక్ష్యం కాదని క్రీడల్లో పాల్గొనడం,ఓటమి నుండి నేర్చుకోవడం,పట్టుదలతో ముందుకు సాగడమే అసలైన విజయం అని అన్నారు.విద్యార్థులు తమ ప్రతిభతో తల్లిదండ్రులకు,గ్రామానికి,మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్,ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ యాకుబ్,పిడి లు మల్లేష్,మారయ్య,శ్రీనివాస్,పిఈటీలు ప్రతాప్,చాంద్ పాషా,ఎన్ ఎస్ యు ఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిలుముల సాయికుమార్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోట నరేష్,వైస్ ప్రెసిడెంట్ రంగు సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# తెలంగాణలో జనసేన నే ప్రత్యామ్నాయం

**జనసేన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్...వెల్లడి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్29 (లోకల్ గైడ్ న్యూస్) :** తెలంగాణలో జనసేనపార్టీ ప్రత్యామ్నాయంగా మారబోతుందని జనసేనపార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,మాజీ హెల్త్ డైరెక్టర్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ అన్నారు.హన్మకొండలో హరిత కాకతీయ హోటల్ హాల్ లో ఏర్పాటు చేసిన జనసేనపార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయమే జనసేన లక్ష్యమని తెలిపారు. పట్టభద్రులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ నియామకాలు,యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాలను శాసనమండలి వేదికగా బలంగా ప్రస్తావిస్తామని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, హక్కులు అందేలా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.జనసేన తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. మచ్చ సుధాకర్, శ్రీధర శర్మ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి,జిల్లా నేతలు గాదె పృథ్వీ గోళ్ల రాజేంద్రప్రసాద్,గద్దం రాకేష్,డా.పద్మజదేవి,కరాటే ప్రభాకర్,మెరుగు శివకోటి,అమంద సునీల్,నామాల సిద్ధులు,రాజ్ కుమార్,ప్రశాంత్ రెడ్డి,ఐర్ల శివ,ముష్కు రమేష్,ప్రశాంత్,సనత్,ప్రసన్న కుమార్,చక్రపాణి,రవిష్,నగేష్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కేంద్రాల్లో ఫుడ్ కమిషన్ తనిఖీలు

**మధ్యాహ్న భోజనం, మెనూ అమలుపై అధికారుల ఆరా**

**ఆదిలాబాద్ గుడిహత్నూర్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29: :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, సీతాగొంది అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, సభ్యుడు ఒరిగంటి ఆనంద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యత, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ అమలు, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాణ్యమైన భోజనం అందడం లేదని విద్యార్థులు కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. కొందరు విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుని తింటున్న విషయంపై అధికారులు, నిర్వాహకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదర్శ పాఠశాలలో సరఫరా చేసిన కోడిగుడ్లు తక్కువ బరువుతో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అవగాహన లేకపోవడంపై డీఈవో మాధవిని ప్రశ్నించారు.కమిషన్ చైర్మన్ పర్యటనకు మండలస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ రాథోడ్ రవీందర్, ఐసీడీఎస్ పీడీ మిల్కా, డీసీఎస్ఓ నందిని, సుధారాణి, ప్రత్యేక అధికారి బొంగురాల సునీత, ఎంఈఓ గోపాల్‌సింగ్ తిలావత్, ఇన్‌చార్జి ఎంహెచ్ఓ మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ లో నీటి నాణ్యత తనిఖీలు



**నిజామాబాదు జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 29:** నిజామాబాద్ రైల్వే స్టేషన్, రైల్వే కాలనీల్లో నీటి నాణ్యత తనిఖీలను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ముమ్మరం చేశారు. ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 28 వరకు నిజామాబాద్ రైల్వే స్టేషన్, రైల్వే కాలనీల్లో సేకరించిన 531 నీటి నమూనాలు తాగునీటికి అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారణ చేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రయాణికులు మరియు రైల్వే వ్యవస్థకు సురక్షితమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ డివిజన్ పరిధిలోని నిజామాబాద్ రైల్వే స్టేషన్ మరియు అనుబంధ రైల్వే కాలనీల్లో తనిఖీలు, నిర్వహణ చర్యలు మరియు నీటి నాణ్యత పర్యవేక్షణను మరింత బలోపేతం చేసింది.ఈ తనిఖీల్లో భూగర్భ జల వనరులు, మున్సిపల్ నీటి సరఫరా, నీటి నిల్వ సదుపాయాలు, క్లోరినేషన్ ప్రక్రియలు మరియు నీటి పంపిణీ వ్యవస్థలను పరిశీలిస్తున్నారు. నీటి నాణ్యతపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం, అవశేష క్లోరిన్ స్థాయిలను ప్రతిరోజూ తనిఖీ చేయడంతో పాటు, నీటిలో ఈ. కోలీ (జు. ఎశీశ్రీఱ) వంటి కలుషితాల ఉనికిని గుర్తించేందుకు క్రమం తప్పకుండా బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 21 ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 28 వరకు నిజామాబాద్ రైల్వే స్టేషన్ మరియు రైల్వే కాలనీల్లో సేకరించిన నీటి నమూనాలను పరీక్షించగా, అన్ని ప్రమాణాల ప్రకారం నీటి నాణ్యత సంతృప్తికరంగా ఉన్నట్లు నిర్ధారించారు. పర్యవేక్షణలో ముఖ్యమైన అంశాలు: రైల్వే స్టేషన్ మరియు రైల్వే కాలనీల్లో తాగునీటికి సంబంధించిన 531 నీటి నమూనాలను అవశేష క్లోరిన్ స్థాయిల కోసం పరీక్షించగా, అన్ని నమూనాలు సంతృప్తికరంగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఒక్క నమూనా కూడా వినియోగానికి అనర్హంగా గుర్తించబడలేదు. 134 తాగునీటి నమూనాలను బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహించగా, ఏ ఒక్క నమూనా కూడా అసురక్షితంగా గుర్తించబడలేదు. అలాగే, ఏ నమూనా కూడా ఈ.కోలీ (జు.ఎశీశ్రీఱ) పాజిటివ్‌గా గుర్తించబడలేదు. ఇంజినీరింగ్ మరియు వైద్య విభాగాల అధికారులు సంయుక్తంగా తాగునీటి వనరులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్లు మరియు హై లెవల్ రిజర్వాయర్లు ను తనిఖీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, నీటి నాణ్యత పై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, తాగునీరు ఎటువంటి కలుషితానికి గురికాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్లలో సరఫరా చేసే తాగునీరు ఇండియన్ రైల్వేస్ మెడికల్ మాన్యువల్ లో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తరచుగా పరీక్షలు మరియు పర్యవేక్షణ చేపట్టడం ద్వారా జోన్ వ్యాప్తంగా ఇదే స్థాయి అప్రమత్తతను కొనసాగించాలని అధికారులు మరియు పర్యవేక్షకులను ఆయన ఆదేశించారు. ప్రయాణికులు మరియు రైల్వే కాలనీ నివాసితులందరికీ శుభ్రమైన, సురక్షితమైన మరియు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

## సింగరేణి బకాయి బిజెపి లాడాయి నిరసన విజయవంతం చేయండి.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** సింగరేణి కార్మికులకి అండగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావ్ ఆధ్వర్యంలో నేడు సిసిసి క్రాస్ రోడ్డు హెచ్ పి పెట్రోల్ పుంపు వద్ద ఉదయం10గంటల నుండి ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు.ఈ మేరకు బెల్లంపల్లి పట్టణ సమీపంలోని శాంతిఖనీ మైన్ వద్ద మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమరాజుల శ్రీదేవి,జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ స్థానిక నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.సింగరేణి సంస్థ కార్మికులు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపుకై చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, బెల్లంపల్లి మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ గజ్జెల్లి రాజ్ కుమార్,మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇంఛార్జి నల్లుల సంగీత,నాయకులు బాసబోయిన యుగంధర్,శ్రీనివాస రాజు,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల విజేతలను సత్కరించిన గీతం హైదరాబాద్

**విశ్వవిద్యాలయానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు నాయకత్వం సూచన**



**పఠాన్ చేరు, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ):** గీతం విశాఖపట్నం ప్రాంగణంలో సెప్టెంబర్ 26-27న జరిగిన డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి మెమోరియల్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో సత్తా చాటిన గీతం హైదరాబాద్ విద్యార్థులను మంగళవారం ఘనంగా సత్కరించారు. గీతం క్యాంపస్ లైఫ్, క్రీడా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల నుంచి 555 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ తో పాటు శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యం, స్కిట్లు, సంగీతం వంటి సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్ లో గీతం హైదరాబాద్ పురుషుల జట్టు 200మీ, 1500మీ, 4ఇ100మీ రిలే, షాట్ పుట్ లో స్వర్ణం, 100మీ, షాట్ పుట్, డిస్కస్ త్రోలో కాంస్యంతో మొత్తం 7 పతకాలు సాధించింది. మహిళల జట్టు 100మీ, 200మీ, 1500మీ, 4ఇ100మీ రిలేలో స్వర్ణంతో పాటు రజత, కాంస్య పతకాలతో 10 పతకాలు గెలుచుకుంది. టీమ్ ఈవెంట్లలో టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వాలీబాల్, మిక్స్ డ్ డబుల్స్ పికిల్ బాల్ లో రజత పతకాలు సాధించారు. సాంస్కృతిక విభాగంలో బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కల్చరల్ ఛాంపియన్ షిప్ లో ప్రథమ బహుమతి, పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు, స్కిట్లలో ద్వితీయ స్థానం సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు అత్యుత్తమ విద్యార్థులను ఎంపిక చేశారు. విజేతలను గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం- క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు పతకాలు, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి అభినందించారు.

# బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ (బీ ఎస్ ఎఫ్ )

- హైదరాబాద్ విశ్వవిద్యాలయం (ఎచ్ సి యూ ).

విమర్శనాత్మక ఆలోచన 'విషం' కాదు.

అంబేడ్కర్ భావజాల సాహిత్యంపై పి

ఏం ఓ నిఘాను వ్యతిరేకిద్దాం!




**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29:** - కేంద్ర విశ్వవిద్యాలయాల్లో డా. బి.ఆర్. అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, పెరియార్, గెయిల్ ఓంవెడ్ట్, కంచ ఐలయ్య షెపర్డ్, షర్మిలా రేగే వంటి ఆలోచనాపరుల రచనలు బోధిస్తున్న కోర్సుల వివరాలు, వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను కోరుతూ కేంద్ర ఉన్నత విద్యాశాఖ చర్యలు తీసుకోవడాన్ని బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ (బీ ఎస్ ఎఫ్ --ఎచ్ సి యూ ) తీవ్రంగా ఖండిస్తోంది.స్ఖ్ల లోని ఒక అనామక ఖాతా ఈ రచనలను "విషం"గా పేర్కొంటూ చేసిన పోస్టు తర్వాత ఈ వివరాలు కోరబడ్డాయి. ఒక సోషల్ మీడియా పోస్టును ఆధారంగా చేసుకుని విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కోర్సులపై సమీక్ష కోరడం విద్యా వ్యవస్థలో ఆందోళన కలిగించే పరిణామం. పాఠ్యాంశాలపై నిర్ణయాలు అధ్యాపకులు, సంబంధిత విభాగాలు, బోర్డ్స్ ఆఫ్ స్టడీస్, అకడమిక్ కౌన్సిళ్లు వంటి విద్యా సంస్థల చర్చల ద్వారా జరగాలి. సోషల్ మీడి యా ఆరోపణలు వాటికి ప్రత్యామ్నాయం కాకూడదు.అంబేడ్కర్, పూలే, సావిత్రిబాయి పూలే, పెరియార్ వంటి వారు కేవలం కొన్ని పేర్లు కాదు. భారత సమాజంలోని కులం, అసమానత, పితృస్వామ్యం, వివక్ష వంటి సమస్యలను ప్రశ్నించిన ఆలోచనా సంప్రదాయానికి వారు ప్రతినిధులు. వారి రచనలను చదవడం అంటే ఒక నిర్దిష్ట అభిప్రాయాన్ని విద్యార్థులపై రుద్దడం కాదు. ఆ రచనలను చదివి, ప్రశ్నించి, విమర్శించి, వాటితో ఏకీభవించాలా లేదా అనే విషయాన్ని విద్యార్థులే నిర్ణయించుకునే అవకాశం కల్పించడం.ప్రత్యేకంగా కులం, లింగం, సామాజిక అసమానతలపై చదువుతున్న విద్యార్థుల సంఖ్య వంటి వివరాలను సేకరించడం ఎందుకు అవసరమో కూడా స్పష్టత ఉండాలి. విద్యార్థులు ఏ అంశాలను చదువుతున్నారనే కారణంతో వారు గుర్తించబడుతున్నారనే భావన ఏర్పడితే, అది స్వేచ్ఛగా ప్రశ్నించే విద్యా వాతావరణానికి మంచిది కాదు. అంబేడ్కర్‌ను దేశవ్యాప్తంగా గౌరవిస్తూ, ఆయన ఆలోచనలను విద్యార్థులు చదివే అవకాశం మాత్రం పరిమితం చేయడం పరస్పర విరుద్ధమైన పరిస్థితికి దారితీస్తుంది. ముఖ్యంగా 'కుల నిర్మూలన' (అన్నిహిలేషన్ అఫ్ క్యాస్ట్ ) వంటి రచనలు భారత సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, కుల వ్యవస్థపై చర్చించడానికి ఇప్పటికీ ముఖ్యమైన మేధో వనరులు. వాటిని చదవడం, చర్చించడం, విమర్శించడం విశ్వవిద్యాలయాల బాధ్యతలో భాగం. విశ్వవిద్యాలయం అంటే కేవలం ఉద్యోగాలకు అవసరమైన విద్యను అందించే స్థలం కాదు. సమాజాన్ని ప్రశ్నించే, ఉన్న వ్యవస్థను పరిశీలించే, భిన్నమైన ఆలోచనలను చర్చించే వేదిక కూడా. ఒక ఆలోచనతో ఏకీభవించకపోతే దానికి సమాధానం మరొక ఆలోచన. పుస్తకాన్ని లేదా కోర్సును తొలగించడం కాదు.

బీ ఎస్ ఎఫ్ --ఎచ్ సి యూ డిమాండ్లు

- కుల వ్యతిరేక, బహుజన, దళిత, ఆదివాసీ, స్త్రీవాద అధ్యయనాలపై అనవసర జోక్యాన్ని నిలిపివేయాలి. - కోర్సుల సమీక్ష, విద్యార్థుల వివరాల సేకరణకు స్పష్టమైన విద్యా కారణాలు, విధివిధానాలను వెల్లడించాలి. - విశ్వవిద్యాలయాల పాఠ్యాంశాల నిర్ణయాల్లో అకడమిక్ స్వయం ప్రతిపత్తిని గౌరవించాలి. - అంబేడ్కర్, పూలే, సావిత్రిబాయి పూలే, పెరియార్ తదితరుల కుల వ్యతిరేక, సామాజిక న్యాయ ఆలోచనలను అధ్యయనం చేసే అవకాశాలను రక్షించాలి. తరగతి గది భయపడే ప్రదేశం కాదు. ప్రశ్నించే ప్రదేశం. ఒక పుస్తకాన్ని చదివినందుకు, ఒక ఆలోచనను అధ్యయనం చేసినందుకు విద్యార్థి తనను తాను వెనక్కి తీసుకునే పరిస్థితి రావద్దు. విద్యా స్వయం ప్రతిపత్తిని కాపాడుదాం! విమర్శనాత్మక ఆలోచనను రక్షిద్దాం! కుల నిర్మూలన, సామాజిక న్యాయం కోసం నిలబడుదాం!

## కేంద్ర నిధులతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్‌పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం సిగ్గుచేటు

# రితేష్ రాథోడ్, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29 (నిర్మల్) :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్మల్ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మంజూరు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్‌ను ప్రారంభించకుండా కాలయాపన చేస్తూ, ప్రజారోగ్యంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం సుమారు ?23.74 కోట్ల భారీ నిధులతో నిర్మల్‌కు ఈ అత్యాధునిక క్రిటికల్ కేర్ సెంటర్‌ను మంజూరు చేసింది. బీజేపీ శాసనసభాపక్ష నేత (దీజీూా ాఖ్మిఎవతీ), స్థానిక శాసనసభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించారు. కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను విడుదల చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇంకా సుమారు ?10 కోట్ల విలువ చేసే, ఆసుపత్రికి అవసరమైన ఫర్నిచర్, అత్యవసర వైద్య పరికరాల (జునబఱజూఎవత్) కోసం కేంద్రం నిధులు అందించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో సమకూర్చలేదు. ఆసుపత్రి భవనం సిద్ధంగా ఉన్నా పరికరాలు లేకపోతే అది ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది? కేవలం శిలాఫలకాల మీద పేర్ల కోసమో, క్రెడిట్ కొట్టేయడానికో, మొక్కుబడిగా రిబ్బన్లు కట్ చేసి చేతులు దులుపుకునే సంస్కృతి మహేశ్వర్ రెడ్డి గారిది కాదు. క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభమైన మరుక్షణమే పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఉపయోగపడాలన్నదే ఆయన తపన. అందుకే అవసరమైన ఎక్విప్‌మెంట్, సిబ్బందిని వెంటనే కేటాయించాలని ఆయన పదేపదే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రారంభోత్సవ తేదీ నిర్ణయించడానికి మహేశ్వర్ రెడ్డి గారు ప్రభుత్వంలో లేరు. అధికారం, అధికార యంత్రాంగం మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల్లోనే ఉంది. ఆయన చేతిలో ఏముందని ఆసుపత్రి ప్రారంభాన్ని ఆపుతారు? కేంద్రం ఇచ్చిన ప్రతి పైసానూ సద్వినియోగం చేసుకుని, మిగిలిన పనులన్నీ పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నలుగురిని వెంటబెట్టుకుని వచ్చి, ఇష్టమొచ్చినట్లు మహేశ్వర్ రెడ్డి గారిపై అసత్య నిందలు వేస్తూ చేస్తున్న చిల్లర రాజకీయాలు మానుకోవాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గారిని కోరుతున్నాం. తప్పుడు కూతలు కూసే బదులు చేతనైతే ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఇప్పటికైనా ప్రభుత్వం చిల్లర రాజకీయాలు, తప్పుడు ప్రచారాలు మాని... కేంద్రం కేటాయించిన నిధులతో పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చి, యుద్ధప్రాతిపదికన క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో ఫంక్షనింగ్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో నిర్మల్ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.

# ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**మాదాపూర్ లో ఉచిత వైద్య పరీక్షలు**

**- డోంట్ మిస్ ఎ బీట్ నినాదంతో చైతన్యం**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ లోని డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ కార్యాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో, చందానగర్ ఓమెగా, పిఆర్ కె హాస్పిటల్ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కార్డియాలజిస్ట్ డాక్టర్ భానుకిరణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. పర్యావరణ మార్పులు, మారిన జీవనశైలితో గుండె జబ్బులు పెరుగుతున్నాయని అన్నారు. డబ్ల్యూహెచ్ఓ వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా 2011 నుండి సెప్టెంబర్ 29న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయని, ఈ ఏడాది నినాదం 'డోంట్ మిస్ ఎ బీట్' అని తెలిపారు. గుండె రక్తనాళాల్లో బ్లాక్స్ వల్ల రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడి హార్ట్ ఎటాక్ వస్తుందని, మధుమేహం, బీపీ, అధిక బరువు, శ్రమ లేకపోవడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం, అధిక కొవ్వు, మైదా పదార్థాలు కారణమని వివరించారు. లక్షణాలు -ఛాతిలో ఆకస్మిక నొప్పి మెడ, ఎడమ చేయి, దవడ వరకు వ్యాపించడం, మైకం, వికారం, చెమటలు, గుండె వేగంగా కొట్టుకోవడం అని తెలిపారు. నివారణకు - మధుమేహం, కొలెస్ట్రాల్ నియంత్రణ, ధూమపానం మానేయడం, రోజూ 30 నిమిషాలు వ్యాయామం, నడక, యోగా, ప్రాణాయామం, ఫాస్ట్ ఫుడ్, కూల్ డ్రింక్స్, రెడ్ మీట్, ఎక్కువ నూనె మానేయడం, ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్, మొలకలు, తృణధాన్యాలు, చేపలు, గుడ్లు, పాలు తీసుకోవడం, 6-7 గంటల నిద్ర, ఏడాదికోసారి 2డీ ఈసి హెచ్ ఓ పరీక్ష చేయించుకోవాలని, గుండెపోటు వస్తే ఆస్పిరిన్ టాబ్లెట్ చప్పరించాలని సూచించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, 2డి ఈసిహెచ్ ఓ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో డ్రీమ్ ఫర్ గుడ్ నిర్వాహకురాలు చావ అరుణ, సిబ్బంది, మహిళలు, కాలనీ వాసులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ సభ్యులు శివరామిరెడ్డి, బాలాజీ, హాస్పిటల్ ప్రతినిధులు జాకీర్ హుసేన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఉన్న ఇసుక రీచ్‌ల నుంచే రవాణాకు అనుమతి అధికారుల స్పష్టం



నారాయణపేట సెప్టెంబర్ 29:మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్కూరు, వర్ద్వాట్, అమ్మపల్లి ప్రాంతాల్లో ఉన్న ఇసుక రీచ్‌లను మాగనూరు ఎస్సై అశోక్ బాబు, రెవెన్యూ ఆర్ఐ సురేందర్, మైనింగ్ ఆర్ఐ రాజారెడ్డిలు సంయుక్తంగా పరిశీలించా రు.ఈ సందర్భంగా ఆయా ఇసుక రీచ్‌లలో జరుగుతు న్న కార్యకలాపాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇసుక తవ్వకం, నిల్వ, రవాణాకు సంబంధించిన అనుమతులు, రికార్డులు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది వివరాలను పరిశీలించారు. రీచ్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న జి పి ఓ లు, ఎస్ ఆర్ ఎ లకు భద్రతాపరమైన అంశాలపై పలు సూచనలు చేశారు. అనుమతులు ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి మాత్రమే నిబంధనల ప్రకారం ఇసుకను రవాణా చేయాలని, ప్రతి వాహనానికి అవసరమైన అనుమతులు, పర్మిట్లు, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం మాత్రమే రవాణాకు అనుమతించాలని అధికారులు సూచించారు. ఇసుక పర్మిషన్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా లేదా అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించిన వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రీచ్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేని ఇసుక రవాణాకు అవకాశం ఇవ్వవద్దని హెచ్చరించారు. ఇసుక రీచ్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వాహనాలు లేదా అక్రమ రవాణా గుర్తించిన వెంటనే సంబంధిత పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు తెలిపారు. అధికారులు మాట్లాడుతూప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక తవ్వకం, రవాణా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతో పాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతులు ఉన్న వాహనాలకు మాత్రమే రవాణాకు అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. పర్మిషన్ లేకుండా ఇసుకను రవాణా చేస్తే వాహనాలను గుర్తించి, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ఇసుక అక్రమ రవాణా లేదా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## సున్నం చెరువు, తుమ్మిడికుంట అభివృద్ధిపై సంయుక్త సమీక్ష

-సీఎం ప్రారంభోత్సవం నేపథ్యంలో పనుల వేగవంతానికి ఆదేశం



**సైబరాబాద్, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఛాంబర్‌లో సున్నం చెరువు, తుమ్మిడికుంట అభివృద్ధి పనులపై సంయుక్త సమన్వయ సమావేశం జరిగింది. సీఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్ తో పాటు సీఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బీ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న ప్రారంభోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. సున్నం చెరువు వద్ద ఇప్పటికే ఉన్న కల్వర్టు వరకు సెంట్రల్ మీడియన్ పొడిగింపు, చెరువు నుంచి కల్వర్టు వరకు ఫుట్‌పాత్ విస్తరణ, పరిసరాలలో అలంకరణ లైటింగ్, వీధి దీపాల ఏర్పాటు, పర్వత్ నగర్ నుంచి సున్నం చెరువుకు రహదారి కనెక్టివిటీ పనులను పరిశీలించారు. తుమ్మిడికుంట వద్ద వెనుక ప్రవేశ ద్వారం నుంచి ఏసీ బస్ స్టాప్ వరకు ఫుట్‌పాత్ కనెక్టివిటీ, చెరువు పరిసరాలలో అలంకరణ లైటింగ్, సింధు హాస్పిటల్ కు అనుసంధాన రహదారి, తుమ్మిడికుంట నుంచి స్మైలైన్ డెంటల్ వైపు ఉన్న అవుట్‌లెట్ డ్రెయిన్‌కు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులపై చర్చించారు. గుర్తించిన పనులను సంబంధిత శాఖలు సమన్వయంతో వెంటనే చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

## రోడ్డు ఉన్నా.. ప్రయాణం మాత్రం మురుగులో!

గాయత్రినగర్‌లో నెలలుగా మురుగునీటి సమస్య..

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం



**కుప్పుల పూర్ సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** రహదారి ఉన్నా దానిపై ప్రయాణించలేని పరిస్థితి సుచిత్ర గాయత్రినగర్‌లో నెలకొంది. నెలల తరబడి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటే మురుగునీటిని దాటుకుంటూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు సైతం మురుగునీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని చెబుతున్నారు. జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని గాయత్రినగర్‌లో రహదారులపై నిరంతరం మురుగునీరు ప్రవహిస్తుండటంతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు ఎక్కడుందో.. మురుగు ఎక్కడ మొదలవుతుందో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. వాహనాలు వెళ్లే సమయంలో మురుగునీరు చుట్టుపక్కల చిమ్ముతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నిలిచి ఉండటంతో దుర్వాసన, దోమల సమస్య కూడా పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. దీంతో పారిశుధ్య పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు మురుగునీటిలో నడవాల్సి రావడం ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా..సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. తాత్కాలిక చర్యలతో సమస్యను పక్కన పెట్టకుండా మురుగునీరు రోడ్డుపైకి వస్తున్న కారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. రోడ్లను మురుగునీటి ప్రవాహానికి కాకుండా ప్రజల సురక్షిత రాకపోకలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## డికవర్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక "వాల్వ్ క్లినిక్" ప్రారంభం




**గండిపేట్, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్):** వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సమగ్ర, అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు మంగళవారం మెడికవర్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రత్యేక "వాల్వ్ క్లినిక్"ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ హాజరై క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని అన్నారు. ప్రస్తుతం గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన సమయంలో చికిత్స అందించేందుకు ప్రత్యేక వాల్వ్ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ క్లినిక్‌లో కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లు, ఇతర వైద్య నిపుణులు సమన్వయంతో ప్రతి రోగి అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ. శరత్ రెడ్డి మాట్లాడుతూ, వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రారంభించిన ఈ వాల్వ్ క్లినిక్ గుండె వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గుండె వాల్వ్ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. సరైన సమయంలో వ్యాధిని నిర్ధారించి చికిత్స అందించడం ద్వారా రోగులు సాధారణ జీవితం కొనసాగించవచ్చని అన్నారు. వాల్వ్ క్లినిక్‌లో అత్యాధునిక నిర్ధారణ, వైద్య, శస్త్రచికిత్స సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ శరత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకృష్ణ శ్రీకాకుళపు (కార్డియాలజిస్ట్), డాక్టర్ వివేక్ బాబు బొజ్జవార్ (కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్), డాక్టర్ శ్రీవాస్తవ్ (రీజినల్ మెడికల్ సూపరింటెండెంట్), డాక్టర్ స్వరూప్ (సెంటర్ హెడ్), డాక్టర్ కిషోర్ (మెడికల్ సూపరింటెండెంట్) తదితరులు పాల్గొన్నారు

## అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం

-మూడు జోన్లలో 15 అక్రమ నిర్మాణాల కూల్చివేత-2 నోటీసులు జారీ



**సైబరాబాద్, సెప్టెంబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మరం చేశాయి. మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా 15 అనధికార నిర్మాణాలను గుర్తించి, 15 కూల్చివేతలు చేపట్టగా, 2 నోటీసులు జారీ చేశారు. జోన్ల వారీగా కూల్చివేతల వివరాలు: శేరిలింగంపల్లి జోన్-5, కూకట్‌పల్లి జోన్ -4, కుత్బుల్లాపూర్ జోన్ -6.మూడు జోన్లలోనూ గుర్తింపు నుంచి తదుపరి చర్యల వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కొనసాగుతోందని, ప్రతి కేసును నిబంధనల ప్రకారం చర్యలకు తీసుకెళ్తున్నామని అధికారులు తెలిపారు. ప్రతి కేసుపై నిరంతర పర్యవేక్షణతో సకాలంలో చర్యలు చేపట్టాలని సీఎంసీ కమిషనర్ బృందాలను ఆదేశించారు. అక్రమ నిర్మాణాల నియంత్రణకు తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## రిమ్స్ మార్చురీలో హెడ్ కానిస్టేబుల్ పార్థివదేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క,నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29 :** ఆదిలాబాద్: పంచాయతీరాజ్ శాఖ ఈఈ శివరాం సోదరుడు, హెడ్ కానిస్టేబుల్ బాబూలాల్ ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డితో కలిసి రిమ్స్ మార్చురీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ బాబూలాల్ పార్థివదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బాబూలాల్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట నార్నూర్ మండల అధ్యక్షుడు చౌహాన్ గోవింద్ రావు, నార్నూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్, నార్నూర్ ఉపసర్పంచ్ మహమ్మద్ క్రిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదు

-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలోని భూ సమస్యలపై నాటి సీఎం వై యస్సార్ నుంచి కే సి ఆర్ వరకు వారి దృష్టికి తెచ్చాను.

అసెంబ్లీ సమావేశాల్లోనూ పెండింగ్ లో ఉన్న భూ సమస్య లపై మాట్లాడాను శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు మెట్రో లైన్ శంకుస్థాపన చేసిన రోజు సభ వేదిక పై నాటి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ దృష్టి తెచ్చిన సంగతి మర్చిపోతే ఎలా.. .

ఈ భూ సమస్యలపై నేటికీ పోరాడుతున్నా, నేను ముఖ్య మంత్రులకు, మంత్రులకు, కలెక్టర్ లకు ఇచ్చిన లేఖలు నా దగ్గర ఉన్నాయి.

రాజకీయ లబ్ధికోసం నాపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదు -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



**రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ) :** నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాపై మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం ఏమాత్రం తగదని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం నాటి ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నుంచి గత ముఖ్యమంత్రి కేసీఆర్ వరకు వినతి పత్రాలను ఇచ్చి వాటి పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. పలుమార్లు అసెంబ్లీ సమావేశాల్లోనూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని భూ సమస్యలను ప్రస్తావించిన సందర్భాలు ఉన్నాయన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ.... ముఖ్యమంత్రులు మొదలుకొని, కలెక్టర్లు, నాటి సిఎస్ సోమేశ్ కుమార్ కూడా నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని బహదూర్ గూడ, గాన్సియాగూడా లోని పైగా లాండ్స్ భూమస్యలపై విన్న వించడం జరిగిందన్నారు. నేను గత ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని, మంత్రులను ఎప్పుడూ భూ సమస్య లపై సంప్రదించలేదనీ, అసలు ఆ విషయమే పట్టించుకోలేదనీ మాజీమంత్రి కే టి ఆర్ నాపై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అయన నాపై చేసిన పచ్చి అబద్ధాలన్నారు. కే టి ఆర్ ఈ ఆరోపణలు చేసే ముందు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. 2022, డిసెంబర్ 22వ తేదిన అప్ప జంక్షన్ వద్ద శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు మెట్రోకు శంకుస్థాపన చేసిన సందర్భంలో జరిగిన బహిరంగ సభలో కూడా సభావేదిక సాక్షిగా నేను ఈ సమస్యను కెసిఆర్, కే టి ఆర్ దృష్టికి తిసుకోచ్చిన సంగతి మరిచిపోయినట్లున్నారని గుర్తు చేశారు. అంత పెద్ద బహిరంగ సభలో నియోజకవర్గంలోని భూ సమస్యలపై మాట్లాడిన వీడియోలు ఒకసారి చూసి వినాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ భూ సమస్యలు ఏనాడూ మా దృష్టికి తిసుకు రాలేదని, మీ ఎమ్మెల్యే మా దృష్టికి తెస్తే కే సి ఆర్ అప్పుడే పరిష్కారం చూపే వారని మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. కేవలం బహుదూర్గుడ భూములే కాకా ఇంకా శంషాబాద్ మండలంలోని కోత్వాల్ గూడలోని ఎనిమి ప్రాపర్టీస్, సుల్తాన్ పల్లి లోని భూదాన్ భూములు మల్కారం, జూకల్, రామంజపూర్, పెద్ద గోల్కొండ, చౌదరిగుడా, నర్కుడా, పెద్ద షాపూర్లలోని భూ సమస్య లతో పాటు అత్తాపూర్ లోని భూపాల్ నగర్, జలాల్ బాబా నగర్, రాజేంద్రనగర్ లోని హనుమాన్ నగర్, గండిపేట్ మండలంలోని వట్టినాగులపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న భూ మస్యలపై నేను గత ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని, మంత్రులను పలు మార్లు కలిసి వినతి పత్రాలు ఇచ్చి భూ సమస్యల పరిష్కారం చూపాలని కోరానన్నారు. 2017, నవంబర్ 6వ తేదీన జరిగిన అసెంబ్లీ సమావేశంలో జలాల్ బాబా నగర్,భూపాల్ నగర్,హనుమాన్ నగర్ భూ సమస్య కూడా మాట్లాడిన వీడియోమీ ముందు ఉంచుతున్నానన్నారు. వాస్తవాలు ఏమిటంటే నేను నా ప్రజల కోసం, వారి భూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నానని తెలిపారు. ఆ తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో కూడా కెసిఆర్, కే టి ఆర్, అధికారులకు ఎన్నో వినతిపత్రాలు ఇచ్చానన్నారు. ప్రత్యేకంగా 2020, 2022, 2023 సంవత్సరాల్లో వారికి అనేకసార్లు విన్నవించాను. అప్పటి చీఫ్ సెక్రటరీ శ్రీ సోమేష్ కుమార్ నివాసానికి స్వయంగా వెళ్లి, శంషాబాద్ మండల భూ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇచ్చాను. (దానికి సంబంధించిన ఆధారాలు, లేఖలు నా దగ్గర ఉన్నాయి, అవి మీకు అందజేస్తున్నాను). మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి ద్వారా కూడా ఈ సమస్యను గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. (ఆ లేఖల ప్రతులు కూడా మీ ముందు ఉంచుతున్నాను). అలాగే జిల్లా కలెక్టర్, అప్పటి ఆర్డీఓ చంద్రకళ ద్వారా స్వయంగా కలిసి పరిష్కారం చూపాలని కోరాను. తహసీల్దార్ నుండి కలెక్టర్, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ వారికి అందజేసిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ నా దగ్గర స్పష్టమైన ఆధారాలతో ఉన్నాయని తెలిపారు. ఈ ఆధారాలన్నీ చూస్తే నేను ఎంతలా ప్రయత్నించానో మీకు అర్థమవుతుందన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం నాపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఈ సమస్యల పరిష్కారం కోసం నేను నా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నాను. రీసెంట్ గా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నేను ఎంత గట్టిగా మాట్లాడానో మీరు టీవీల్లో చూసే ఉంటారు. 'ప్రజలు నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు, నేను నా ప్రజలకు ఈ ఒక్క భూ సమస్యలు పరిష్కరిస్తే చాలు, నేను ధన్యుడిని అవుతాను' అని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని వేడుకున్నానని గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే అసెంబ్లీ పోడియం ముందు ధర్నాకు కూడా వెనుకాడనని స్పష్టంగా చెప్పానన్నారు. నా నియోజకవర్గం ప్రజల ఆస్తులు, వారి హక్కులను కాపాడటం నా బాధ్యత అన్నారు. ఈ భూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నాను. అసత్యాలు ప్రచారం చేసేవారిని ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని మీడియా మిత్రులను కోరుతున్నానన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

డిప్యుటేషన్ల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్ని మండలాల ఎంఈవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాల్లో పనిచేసేందుకు పైరవీల ద్వారా డిప్యుటేషన్ పొందే విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉపాధ్యాయుల డిప్యుటేషన్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యుటేషన్లను ప్రోత్సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డిప్యుటేషన్ల విషయంలో తనపై ఒత్తిళు వస్తున్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. తన మిత్రులు సైతం డిప్యుటేషన్ల కోసం కోరిన సందర్భాల్లోనూ విద్యా వ్యవస్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో భాగంగా అధికంగా ఉన్న ఉపాధ్యాయులను షాద్‌నగర్ నియోజకవర్గం వెలుపలికి పంపకుండా, నియోజకవర్గంలోని ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ను ఎమ్మెల్యే కోరారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేరకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

## 17వ ముత్తూట్ ఎం.జార్జ్ ఎక్సలెన్స్ అవార్డులలో పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు అవార్డులను ప్రదానం

చేసిన కమిషనర్ అఫ్ రూరల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్

అఫిసర్ హెచ్. మహేష్ బాబు.

మూత్తుట్ గ్రూప్ సిఎస్ ర్ బృందం.

**లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం :** ముత్తూట్ గ్రూప్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా, ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు "ముత్తూట్ ఎం. జార్జ్ ఎక్సలెన్స్ అవార్డ్స్" (17వ ఎడిషన్) కార్యక్రమాన్ని మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ముత్తూట్ లెర్నింగ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న తొమ్మిదవ తరగతి టాపర్ గా కుమారి అర్చన, ఎనిమిదవ తరగతి టాపర్ కుమారి అక్షయ, ప్రతిభావంతులని గుర్తించి నగదు పురస్కారాలు, జ్ఞాపికలను అందజేశారు.లి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాల్లో భాగంగా ఒక్కో విద్యార్థికి ?3,000 నగదు పారితోషికం, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ముత్తుట్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గడిచిన 17 ఏళ్లలో ముత్తూట్ ఫైనాన్స్ ద్వారా 7 రాష్ట్రాల్లో సుమారు 1,500 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలిచిందని, ఇప్పటివరకు మొత్తం 13,411 స్కాలర్‌షిప్‌లను అందిస్తూ, సుమారు ?3.75 కోట్ల విలువైన ఆర్థిక సాయాన్ని విద్యాభివృద్ధికి కేటాయించిందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రియాజ్ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గారు పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు లో చేపట్టే కార్యక్రమాలను ఇప్పటినుంచే ఒక ఉన్నత స్థానాన్ని ఏర్పాటుచేసుకోవడానికి మీరు చదువులో మంచిగా రాణించాలని ఉన్నత చదువులు చదవాలని కోరారు. అనంతరం హెచ్. మహేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కమీషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ గారు , ఆచార్య రమేష్ గురూజీ గారు విశిష్ట అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సామాజిక సేవా రంగాలు (జూ= ఖీశీఎబం ూతీమ్ముం) ముత్తూట్ గ్రూప్ తన జూ= నిధుల్లో అత్యధిక భాగం (సుమారు 70%) విద్యా రంగానికే వెచ్చిస్తోంది. విద్యతో పాటు ఆరోగ్య సంరక్షణ (ముత్తూట్ స్నేహాశ్రయ ఉచిత హెల్త్ క్యాంప్‌లు), సురక్షితమైన తాగునీటి సదుపాయం, సమాజ అభివృద్ధి కార్యక్రమాలను కూడా సంస్థ నిరంతరం నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఖ+దీఎ పాఠశాల మ్యాథమెటిక్స్ టీచర్ అపర్ణ గారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన విద్యార్థులు ప్రోత్సహించేందుకే ?ముత్తూట్ ఎం. జార్జ్ ఎక్స్ లెన్స్ అవార్డులు ప్రధానం.






**?హైదరాబాద్, ( లోకల్ గైడ్ ) :** ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకే ముత్తుట్ ఎం. జార్జ్ ఎక్స్ లెన్స్ అవార్డులను అందజేయడం జరుగుతుందని ముత్తూట్ ఫైనాన్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ జోనల్ అధికారి బి సంపత్ తెలిపారు. తమ ముత్తూట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రాంతాలు కచ్చితంగా విద్యారంగంలో ప్రతిభ చూపిస్తున్న విద్యార్థులు ప్రోత్సహించేందుకు ఎక్స్ లెన్స్ అవార్డుల పేరుతో నగదు ప్రోత్సాహక అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ....ముత్తూట్ ముత్తూట్ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు "ముత్తూట్ ఎం. జార్జ్ ఎక్సలెన్స్ అవార్డ్స్" (17వ ఎడిషన్) కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ముత్తూట్ లెర్నింగ్ సెంటర్‌లో ఈ అవార్డుల కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఒక్కో విద్యార్థికి రూ. 3వేల చొప్పున విద్యార్థులకు నగదు పురస్కారాలు, జ్ఞాపికలను అందజేశారు. గడిచిన 17 ఏళ్లలో ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో 7 రాష్ట్రాల్లో సుమారు 1,500 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మొత్తం 13,411 స్కాలర్‌షిప్‌లను అందిస్తూ, సుమారు ?3.75 కోట్ల విలువైన ఆర్థిక సాయాన్ని విద్యాభివృద్ధికి కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇటువంటి ప్రాత్సాహకాలు అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఉన్నత విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ?ఈ కార్యక్రమంలో హెచ్. మహేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కమీషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ , ఆచార్య రమేష్ గురూజీ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ సి ఎస్ ఆర్ మేనేజర్ లక్ష్మినారాయణ, రీజినల్ మేనేజర్లు ఎం. పూర్ణచంద్ర గుప్తా, సత్యనారాయణ, రవికిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుకుంటలో ఎయిర్‌ఫీల్డ్‌కు భూసేకరణ

878.13 గుంటల భూమికి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ:

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 29 :** ఆదిలాబాద్ (గ్రామీణ) మండలం అనుకుంట గ్రామంలో ప్రజాప్రయోజనాల కోసం ఉమ్మడి వినియోగ విమానాశ్రయం, ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి 878.13 గుంటల భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. భూసేకరణకు సంబంధించి అనుకుంట గ్రామంలో త్వరలో గ్రామసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభకు వారం రోజుల ముందుగానే నోటీసు జారీ చేస్తామని తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న భూయజమానులు తమ పేర్లు, భూమి విస్తీర్ణం తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా, అభ్యంతరాలు ఉన్నా జిల్లా కలెక్టర్ లేదా భూసేకరణ అధికారికి రాతపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు. ఎయిర్‌ఫీల్డ్ ప్రాజెక్టు కోసం గతంలో టాక్లి, కచ్కంఠి, ఆర్లి--బి, నిషాన్‌ఘాట్ గ్రామాల్లో భూసేకరణకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 2,009.32 ఎకరాల భూమి సేకరణలో భాగంగా అనుకుంటా గ్రామంలోని 878.13 గుంటల భూమికి తాజాగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు వివరించారు. భూసేకరణ ప్రక్రియను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రగతి

ఘనంగా సహకార సంఘం సర్వసభ్య సమావేశం, అభివృద్ధి పనులపై సర్వత్రా హర్షం

చైర్మన్ ఏదుళ్ల పాండురంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్29 ( లోకల్ గైడ్) :** స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం పాలకవర్గ అధ్యక్షులు ఎదుళ్ల పాండురంగా రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం సాధించిన విజయాలు, రైతులకు అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పాలకవర్గం సభ్యులకు వివరించింది.

రైతు సంక్షేమం -- అభివృద్ధి పనులు

రైతుల ఆర్థిక పురోగతే లక్ష్యంగా సంఘం నిరంతరం పనిచేస్తోందని అధ్యక్షులు పేర్కొన్నారు. సంఘ సభ్యులైన రైతులకు వాటా ధనంపై క్రమం తప్పకుండా డివిడెండ్ పంపిణీ కొనసాగిస్తున్నారు. సహకార సంఘ భవనంపై ప్రత్యేకంగా మీటింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేశారు. మరణించిన రైతు కుటుంబాలకు సంఘం తరఫున ఒక్కొక్కరికి రూ. 15,000/- చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడంతో పాటు వ్యవసాయేతర రుణాలను రూ. 10 లక్షల వరకు సకాలంలో అందిస్తున్నారు. రైతులకు వ్యవసాయ, వ్యవసాయేతర సేవలు అందించేందుకు నాబార్డ్ (నాబార్డ్ ) చైర్మన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన గోదాము నిర్మాణం పూర్తి చేసుకుని, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రారంభమై రైతులకు అందుబాటులోకి వచ్చింది. అదేవిధంగా మంజూరైన రైస్ మిల్లు నిర్మాణం కూడా పూర్తయి అందుబాటులోకి రావడం విశేషం.

జాతీయ స్థాయిలో గుర్తింపు

సంఘం సాధిస్తున్న అభివృద్ధి ప్రగతిపై ప్రత్యేక సక్సెస్ స్టోరీని రాసి నాబార్డ్ వారికి పంపించగా, సంఘం జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశంలోనే గుర్తింపు పొందిన ఉత్తమ సహకార సంఘంగా నిలిచిందని పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ గుర్తింపునకు కారణమైన సంఘ సభ్యులు, రైతులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లాభాల బాటలో సంఘం సంఘం ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఆడిట్ పూర్తి చేసుకుని, ఏటా లాభాల బాటలో పయనిస్తోందని పాలకవర్గం తెలిపింది. సంఘ విస్తీర్ణ పరిధిలోని వేలాది మంది రైతులకు పంట రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు తదితర ఆర్థిక తోడ్పాటును అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సీఈఓ బోసు పల్లి గణేష్ ,పాలకవర్గ సభ్యులు ఎదుళ్ల జంగా రెడ్డి, కారింగ్ విశాల, వర్త్య సీతయ్య, బొమ్మకంటి అశోక్, సుబ్బరి జంగయ్య, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లోళ్ల పోచమ్మ, గుర్రం సుధాకర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

ఏకశిలా హాస్పిటల్ ఎండీ డాక్టర్ రమేష్ ,

డిఎంహెచ్వో డాక్టర్. ఎ. అప్పయ్య...వెల్లడి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్29(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. అప్పయ్య సూచించారు. మంగళవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హనుమకొండలోని ఏకశిలా హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో అశోక కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్. అప్పయ్య మాట్లాడుతూ గుండె సంబంధిత నొప్పి వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడంతో పాటు శారీరక వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఏకశిలా హాస్పిటల్ ఎండీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు తమ జీవనశైలిలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం, యోగా వంటి కార్యకలాపాలను తప్పనిసరిగా అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. ఏకశిలా హాస్పిటల్లో నెల రోజులపాటు గుండె సంబంధిత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్, హాస్పిటల్ కార్డియాలజిస్టులు డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్ అనిల్ బన్నా, డాక్టర్ చేతన్ కృష్ణ, క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ లావణ్య, సిటీ సర్జన్ డాక్టర్ సబీహా నిగార్, జనరల్ మేనేజర్ శీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా పరిరక్షణ కు ఏఐఎస్ఎఫ్ పోరాటం

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి

ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రతినిధుల సభ






**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్29(లోకల్ గైడ్ న్యూస్) :** విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు అవుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహించాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి విద్యార్థులను కోరారు.మంగళవారం హనుమకొండ జిల్లా కాజీపేటలోని బాలవికాసలో రెండవ రోజు ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల ప్రతినిధుల సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి విద్యార్థి ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశలో తాను ఏఐఎస్ఎఫ్ తో ప్రయాణించానని, ఏఐఎస్ఎఫ్ నాయకుల ప్రభావం తనపై ఎంతో వుందని, విద్యార్థిగా తనకు మధురమైన జ్ఞాపకాలున్నాయని అన్నారు. సమాజం పూర్తిగా మారుతోందని, తదనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని, పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణకై ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యా సంస్థలలో గంజాయి, మత్తు పానియాల్లాంటి వ్యసనాలకు బానిసలవ్వకుండా విద్యార్థులను చైతన్య పరచాల్సిన బాధ్యత ఏఐఎస్ఎఫ్ నాయకులు,విద్యార్థులపై వుందన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ, విద్య పూర్తి నిర్వచనాన్ని ఇవ్వలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజాన్ని చదవాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకాలను వమ్ము చేయకుండా, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాలన్నారు.ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు సమాజ మార్పు లో కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. తొలుత ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యారంగాన్ని రక్షించుకోవడానికి, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమవుతున్నారని ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగి రాజన్ మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా పాలసీ పేరుతో పేద దళిత, గిరిజన విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కశిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్,రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రఘురాం, ఇటికాల రామకృష్ణ, గ్యార నరేష్ గ్యార, క్రాంతి కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్,వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిడ్డి పార్థసారధి, ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నెట్ వ్యవస్థపై నీలినీడలు

### సబ్జెక్టు ఎంపికలో అస్పష్టత.. పరీక్షల నిర్వహణలో లోపాలు.. విద్యార్థుల భవిష్యత్తుపై అనిశ్చితి




ఉన్నత విద్య, పరిశోధన, అధ్యాపక వృత్తిలో ప్రవేశించాలనుకునే లక్షలాది మంది అభ్యర్థులకు నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (చీజు) ఒక కీలక అర్హత పరీక్ష. అందుకే ఈ పరీక్షకు సంబంధించిన ప్రతి నిబంధన, ప్రతి మార్పు, ప్రతి నిర్ణయం విద్యార్థుల కెరీర్పై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇలాంటి కీలక వ్యవస్థలో అర్హత నిబంధనలపై స్పష్టత, పరీక్షా నిర్వహణలో కచ్చితత్వం, ఫలితాలపై విశ్వసనీయత తప్పనిసరి. అయితే ఇటీవలి పరిణామాలు కొన్ని ప్రాథమిక ప్రశ్నలను ముందుకు తెస్తున్నాయి. ముఖ్యంగా అంతరశాఖ సబ్జెక్టుల ఎంపిక, ఆ అర్హతను తర్వాతి నియామకాల్లో వినియోగించుకునే విధానం, ఈక్వివలెన్సీపై స్పష్టత, ప్రశ్నపత్రాల నాణ్యత వంటి అంశాలపై అభ్యర్థులకు మరింత స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమనే వాదన బలపడుతోంది. పరీక్ష రాసే అవకాశం ఉంటే.. ఉద్యోగానికి అర్హతేనా చీజులో సాధారణంగా అభ్యర్థి తన పీజీ సబ్జెక్టుకు అనుగుణంగా పరీక్ష రాయడం ప్రాధాన్యంగా ఉంటుంది. అదే సమయంలో కొన్ని అంతరశాఖ సబ్జెక్టులకు సంబంధిత విద్యా నేపథ్యాలున్న అభ్యర్థులకు అవకాశాలు కల్పించడం కూడా ఉంది. పాపులేషన్ స్టడీస్ వంటి సబ్జెక్టుల విషయంలో భిన్న విద్యా నేపథ్యాల నుంచి వచ్చే అభ్యర్థులకు అవకాశం ఉండటం అంతరశాఖ విద్యకు దోహదపడే అంశంగా చూడవచ్చు. కానీ ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది. ఒక సబ్జెక్టులో చీజు అర్హత సాధించినంత మాత్రాన, అదే అర్హత ప్రతి విశ్వవిద్యాలయం లేదా ప్రతి అధ్యాపక నియామకానికి స్వయంచాలకంగా వర్తిస్తుందా ఉదాహరణకు ఒక అభ్యర్థి పీజీలో మ్యాథమెటిక్స్ చదివి, అనుమతించబడిన మరో అంతరశాఖ సబ్జెక్టులో చీజు అర్హత సాధిస్తే, భవిష్యత్తులో అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకానికి ఏ అర్హతలు వర్తిస్తాయన్నది సంబంధిత నియామక నోటిఫికేషన్, విశ్వవిద్యాలయ నిబంధనలు, ఖ+జ మార్గదర్శకాలపై ఆధారపడవచ్చు. ఇక్కడే విద్యార్థులకు స్పష్టత అవసరం.చీజు రాయడానికి అనుమతి ఒక విషయం; ఆ అర్హతను ఉద్యోగ నియామకంలో గుర్తించడం మరో విషయం. ఈ రెండింటి మధ్య ఉన్న తేడాను దరఖాస్తు దశలోనే అభ్యర్థికి స్పష్టంగా తెలియజేయాలి. ఈక్వివలెన్సీ ఎవరు నిర్ణయిస్తారు? అంతరశాఖ సబ్జెక్టుల విషయంలో అత్యంత కీలకమైన అంశం ఈక్వివలెన్సీ. ఒక పీజీ సబ్జెక్టుకు మరో చీజు సబ్జెక్టు ఏ మేరకు సంబంధం కలిగి ఉందన్నది, దాని ఆధారంగా ఏ ఉద్యోగాలు లేదా అకడమిక్ అవకాశాలకు అర్హత వస్తుందన్నది స్పష్టంగా నిర్వచించాల్సిన అవసరం ఉంది. ఒక విశ్వవిద్యాలయం ఒక అర్హతను ఆమోదించి, మరో నియామక సంస్థ వేరే ప్రమాణాన్ని అనుసరిస్తే అభ్యర్థి అనిశ్చితిలో పడే అవకాశం ఉంటుంది. అందుకే "ఏ పీజీ సబ్జెక్టు--ఏ చీజు సబ్జెక్టు--ఏ ఉద్యోగ అర్హత" అనే అంశంపై సులభంగా అర్థమయ్యే అధికారిక పట్టికను అందుబాటులో ఉంచడం అవసరం. భ్యర్థి పరీక్ష రాసే ముందు ఈ సమాచారం తెలుసుకునే హక్కు కలిగి ఉండాలి. పరీక్ష పూర్తయ్యాక అర్హత వినియోగంపై సందేహాలు తలెత్తడం విద్యా వ్యవస్థకు ఆరోగ్యకరం కాదు. కోచింగ్ ప్రచారానికి బదులు అధికారిక స్పష్టత సబ్జెక్టుల మధ్య ఉన్న అర్హత నిబంధనలను ఆధారంగా చేసుకుని కోచింగ్ సంస్థలు తమదైన ప్రచారం చేసుకునే అవకాశం ఉంటుంది. "పోటీ తక్కువ", "సులభంగా అర్హత సాధించవచ్చు" వంటి ప్రచారాల కంటే అభ్యర్థులు ఒక విషయాన్నే ముందుగా తెలుసుకోవాలి--- ఆ సర్టిఫికెట్ తన భవిష్యత్తు విద్యా, ఉద్యోగ ప్రయోజనాలకు ఖచ్చితంగా ఎక్కడ ఉపయోగపడుతుంది? ఈ ప్రశ్నకు సమాధానం అధికారిక సంస్థల నుంచే రావాలి. కోచింగ్ మార్కెట్ నుంచి కాదు.ప్రశ్నపత్రాల నాణ్యతపై కూడా ప్రశ్నలుచీజు వ్యవస్థ ఎదుర్కొంటున్న మరో ముఖ్యమైన అంశం పరీక్షల నిర్వహణ, ప్రశ్నపత్రాల నాణ్యత. ఇటీవలి పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాల్లో లోపాలు, ప్రశ్నల పునరావృతం తదితర అంశాలపై వివాదాలు తలెత్తడం పరీక్షా నిర్వహణ ప్రక్రియపై మరిన్ని ప్రశ్నలకు దారితీసింది. పరీక్ష అనంతరం ప్రశ్నపత్రంలో సమస్య ఉందని గుర్తించి పరీక్షను రద్దు చేయాల్సిన పరిస్థితి వస్తే, దాని ప్రత్యక్ష ప్రభావం అభ్యర్థులపైనే పడుతుంది. మళ్లీ దరఖాస్తు, ఫీజు, ప్రయాణం, సమయం, మానసిక ఒత్తిడి---ఇవన్నీ విద్యార్థి భరించాల్సి వస్తాయి. అందువల్ల పరీక్ష నిర్వహణ సంస్థల బాధ్యత కేవలం పరీక్ష తేదీ ప్రకటించడం, పరీక్ష నిర్వహించడం, ఫలితాలు వెల్లడించడం వరకే పరిమితం కాకూడదు. ప్రశ్నపత్రం తయారీ నుంచి తుది ఫలితాల వరకు ప్రతి దశలో నాణ్యత నియంత్రణ ఉండాలి. తప్పిదానికి పరిష్కారం.. విద్యార్థికి పరిహారం వ్యవస్థాగత లోపం కారణంగా పరీక్ష రద్దయితే, "మళ్లీ పరీక్ష రాయండి" అనడం మాత్రమే పరిష్కారం కాకూడదు. పరీక్ష రద్దుకు కారణాలు, బాధ్యత వహించిన వ్యవస్థ, అభ్యర్థులకు కలిగిన అదనపు వ్యయం, తదుపరి పరీక్షకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు వంటి అంశాలపై పారదర్శకమైన విధానం ఉండాలి.లోపం జరిగినప్పుడు విద్యార్థి ఎందుకు నష్టపోవాలి అన్న ప్రశ్నకు వ్యవస్థ సమాధానం చెప్పాలి. పరీక్ష నిర్వహణ సంస్థలపై నమ్మకం నిలవాలంటే జవాబుదారీతనం కూడా ఫలితాలంతే ముఖ్యమైనది. ముందున్న నాలుగు కీలక బాధ్యతలు అంతరశాఖ విద్యకు అవకాశాలను విస్తరించడం అవసరమే. అయితే ఆ అవకాశాలకు స్పష్టమైన పరిధి కూడా ఉండాలి. ఇందుకోసం--- ఏ పీజీ సబ్జెక్టుకు ఏ చీజు సబ్జెక్టులో అవకాశం ఉందో స్పష్టమైన మ్యాపింగ్ ఇవ్వాలి. చీజు అర్హత ఏ అధ్యాపక నియామకాలు, పరిశోధన ప్రవేశాలు లేదా ఇతర అకడమిక్ ప్రయోజనాలకు వర్తిస్తుందో వివరించాలి. ఈక్వివలెన్సీ నిర్ణయించే సంస్థ, ప్రమాణాలను అధికారికంగా వెల్లడించాలి. పరీక్షా లోపాలు, ప్రశ్నపత్రాల పొరపాట్లు, రద్దుల సందర్భంలో విద్యార్థుల ప్రయోజనాలను కాపాడే ప్రామాణిక విధానం రూపొందించాలి.అంతేకాదు, నిబంధనల్లో మార్పులు చేసినప్పుడు ఇప్పటికే అర్హత సాధించిన అభ్యర్థులపై వాటి ప్రభావం ఏమిటన్నదీ ముందుగానే స్పష్టం చేయాలి. చీజు సర్టిఫికెట్.. కేవలం అర్హత పత్రం కాదు చీజు ఒక సాధారణ పోటీ పరీక్ష కాదు. వేలాది మంది విద్యార్థులు దానిని తమ అధ్యాపక, పరిశోధన కెరీర్కు ప్రవేశద్వారంగా చూస్తున్నారు. అందుకే పరీక్షలో అర్హత సాధించిన తర్వాత కూడా "ఈ సర్టిఫికెట్ నాకు ఎక్కడ ఉపయోగపడుతుంది?" అనే సందేహం మిగిలితే వ్యవస్థలో ఏదో లోపం ఉన్నట్టే.విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు కల్పించడం మంచిదే. అంతరశాఖ విద్యను ప్రోత్సహించడం కూడా అవసరమే. కానీ అవకాశం అంటే కేవలం పరీక్ష రాసే అనుమతి కాదు; ఆ అర్హతను భవిష్యత్తులో ఎలా వినియోగించుకోవచ్చో స్పష్టమైన హామీ కూడా కావాలి.అదే విధంగా పరీక్ష నిర్వహణలో పొరపాట్లు జరిగితే వాటి భారాన్ని విద్యార్థులపైకి నెట్టకుండా బాధ్యతను వ్యవస్థలోనే గుర్తించాలి. సబ్జెక్టు ఎంపికలో స్పష్టత.. ఈక్వివలెన్సీలో ఏకరూపత.. ప్రశ్నపత్రాల్లో నాణ్యత.. నిర్వహణలో జవాబుదారీతనం---ఈ నాలుగు అంశాలే చీజుపై విద్యార్థుల నమ్మకాన్ని నిలబెట్టే పునాదులు.లేకపోతే చీజు సర్టిఫికెట్ చేతిలో ఉన్నా, దాని వినియోగంపై సందేహం మిగిలే ప్రమాదం ఉంది. విద్యార్థి ఎన్నేళ్ల శ్రమకు తుది గమ్యం ఒక స్పష్టమైన అర్హత కావాలి; మరో కొత్త సందేహం కాదు. వనం రామకృష్ణ,9440724576మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

**అధికారులు.. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి : మండల ప్రత్యేక అధికారి విష్ణునందన్**



**మిడ్జిల్, సెప్టెంబరు 29: (లోకల్ గైడ్ ) :** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి విష్ణునందన్ సూచించారు. తాగునీరు, విద్యుత్, విద్య, పారిశుద్ధ్యం, వీధికుక్కల బెడద వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**తాగునీటి అవసరాలకు అనుగుణంగా ట్యాంకులు**

మండలంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి అవసరాలు కూడా పెరుగుతున్నాయని సర్పంచ్లు శంకర్, రాములు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. నీటిని వృథా చేయకుండా ప్రతి ఇంటిలో ట్యాపులు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని పేర్కొన్నారు.

**వీధికుక్కల బెడదకు చెక్ పెట్టాలి**

గ్రామాల్లో వీధికుక్కల బెడద పెరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో సభ్యులు కోరారు. కుక్కల బెడద కారణంగా ప్రజలు, చిన్నారులు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతోపాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

**విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

గ్రామాల్లో తరచూ ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

**పాఠశాలల్లో ఏఐ బోధన**

విద్యార్థుల ఆధార్ వివరాలను అప్డేట్ చేయించడంతోపాటు పాఠశాలల్లో ఆంగ్ల బోధనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సమావేశంలో సూచించారు. మండల విద్యాధికారి వెంకట్రాములు మాట్లాడుతూ మండలంలోని ఎనిమిది పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత బోధన కొనసాగుతోందని తెలిపారు. ఓపెన్ స్కూల్ విద్యలో మిడ్జిల్ మండలం జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారిని క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని సూచించారు.

**కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ సమస్యలపై చర్చ**

కేజీబీవీ పరిసరాల్లో పాముల బెడద నివారణకు మొరం పోయించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సర్పంచ్ శంకర్ కోరారు. జెడ్పీహెచ్ఎస్లో వాష్రూమ్ సమస్యను పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

**ప్రజాప్రతినిధులకు సహకరించాలి**

గ్రామాల్లో సమస్యలను గుర్తించడంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, పంచాయతీ కార్యదర్శులు వారికి పూర్తి సహకారం అందించాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, విద్య తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. సమావేశానికి ఏఎంసీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్, తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ఎంఈవో వెంకట్రాములు, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ గౌడ్, ఏవో సిద్ధార్థతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల పర్యవేక్షణలో రాజీ లేదు అదనపు కలెక్టర్ కిరణ్మయి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా ఆధునిక కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ డ్రాప్బాక్స్లో నమోదు పెండింగ్ లో ఉండకూడదన్నారు. 2, 5, 8 తరగతుల విద్యార్థులకు పరాక పై ప్రత్యేక శిక్షణ ఎంతో అవసరం అన్నారు. రంగారెడ్డి జిల్లాలో పాఠశాలల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఉపాధ్యాయులు--విద్యార్థుల హాజరు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు పాఠశాలల్లో బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో డీఈవో వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ ప్యానెల్ పర్యవేక్షణ బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల నమోదు, ఎఫ్ ఎల్ ఎన్ పాఠశాలల సందర్శనలు, అభ్యసన ఫలితాలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ కిరణ్మయి సమీక్షించారు.

ఎఫ్ ఆర్ ఎస్ హాజరుపై కఠిన చర్యలు:

ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజూ తప్పనిసరిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా లేదా సరైన



కారణం లేకుండా ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు చేయని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. సముచిత వివరణ లేని సందర్భాల్లో నిబంధనల ప్రకారం వేతన కోత వంటి చర్యలు చేపట్టాలని డీఈవోను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డ్రాప్బాక్స్లో ఏ ఒక్క విద్యార్థి వివరాలు కూడా పెండింగ్లో ఉండకూడదని స్పష్టం చేశారు. మండలాలు, కాంప్లెక్స్ల వారీగా విద్యార్థుల నమోదు, హాజరు ప్రగతిని నిరంతరం సమీక్షించి వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

పాఠశాలల పర్యవేక్షణలో నాణ్యతకు ప్రాధాన్యత:

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. పాఠశాల సందర్శనల్లో లోపాలను గుర్తించడం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులకు అకడమిక్ మార్గదర్శకత్వం అందిస్తూ బోధనా సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా రెమిడియల్ టీచింగ్ అందించాలని ఆదేశించారు.

అసెస్మెంట్ ఫలితాల ఆధారంగా బోధన మెరుగుపరచాలి:

జిల్లాలో నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటెన్సీ అసెస్మెంట్ ఫలితాలను విశ్లేషించిన సందర్భంగా విద్యార్థులు గణిత సామర్థ్యాల్లో మెరుగైన ప్రగతి కనబరుస్తున్నట్లు అధికారులు వివరించారు. భాషా సామర్థ్యాల్లోనూ సమగ్ర అభివృద్ధి సాధించేలా ప్రత్యేక బోధనా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచించారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులకు నిరంతరం అకడమిక్ సహకారం అందిస్తున్న అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందాల పనితీరును ఆమె అభినందించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి అన్నారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అకడమిక్ బృందాలు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. సమష్టి బాధ్యతతో పనిచేసి రంగారెడ్డి జిల్లాను విద్యా రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\